# కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ బుధవారం 12 మార్చి 2025

సంపుటి: 14, సంచిక: 339 పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## నటుడు పోసానికి భారీ ఊరట

బెయిల్ మంజూరు చేసిన కర్నూలు కోర్టు



2



## టన్నెల్‌లో కొనసాగుతున్న ఆపరేషన్

మృత దేహాలను గుర్తించిన క్యాడవర్ డాగ్స్

2

## చైతన్యం లేకపోతే చట్టాలు వృధానే!

### నేనెప్పుడూ హత్యా రాజకీయాలను ప్రోత్సహించను

- అత్యాచారాలు చేసి తప్పించుకోవడం కుదరదు
- భూ కబ్జాల నివారణకు పకడ్బందీ చట్టాలు
- గంజాయి, మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం
- ఆడబిడ్డలకు రక్షణగా శక్తియాప్ తీసుకొచ్చాం
- వివేకా హత్య వెనక అసలు కోణం అప్పుడు అర్థం కాలే
- అసెంబ్లీలో సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడి

అమరావతి మార్చి 11(నిఘా న్యూస్): ఆడ బిడ్డలపై అత్యాచారం చేసిన వారు ఇకపై తప్పించుకోలేరని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. రాష్ట్రంలో మత విద్వేషాలు లేని వాతావరణం ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ముఠాల కుమ్ములాటలు,ఇక చెల్లవని రాష్ట్రంలో రౌడీలు ఉండడానికి వీల్లేదని ఆయన స్పష్టం చేశారు. రౌడీయిజం చేసి తప్పించుకుంటామంటే కుదరదన్నారు. భూ వివాదాల తోపాటు భూ కబ్జాలు భయంకరంగా ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే భూ కబ్జాలపై ప్రత్యేక చట్టలున్నాయని అవి గుజరాత్ అమలు చేస్తోందన్నారు. భూ కబ్జాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించేలా పకడ్బందీ చట్టాలు తీసుకు వస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. మంగళవారం ..మిగతా 2లో



నా చేతిలో కత్తి ఫొటో పెట్టి నారా సుర రక్త చరిత్ర అని రాయించారు



## పాకిస్తాన్‌లో రైలు హైజాక్

### బలూచీ తీవ్రవాదుల చెరలో వందల మంది బందీలు

బలోచిస్థాన్‌లోని క్వెట్టా నుంచి పెషావర్‌కు రైలు వెళ్తుండగా ఘటన

సైనిక చర్యకు దిగితే ప్రయాణికులను లేపేస్తామని హెచ్చరిక

లాహెూర్ మార్చి 11(నిఘా న్యూస్): పాకిస్థాన్‌లో రైలు హైజాక్‌కు గురైన ఘటన కలకలం సృష్టిస్తోంది. బలోచిస్థాన్ ప్రావిన్స్‌లోని వేర్పాటువాదులు ప్రయాణికుల రైలుపై దాడి చేశారు. వందల మందికి పైగా ప్రయాణికులను బందీలుగా తీసుకున్నామని ప్రకటించుకున్నారు. బలోచిస్థాన్‌లోని క్వెట్టా నుంచి ఖైబర్ పఖ్తుంఖ్వాలోని పెషావర్‌కు రైలు వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. పెషావర్ వెళ్తున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్‌పై వేర్పాటువాదులు భారీస్థాయిలో కాల్పులు జరిపారని బలోచిస్థాన్ ప్రభుత్వ ప్రతినిధి షాహిద్ రిండ్ వెల్లడిరచారు. ఈ ఘటన గురించి తెలియగానే అత్యవసర చర్యలు తీసుకోవాలని స్థానిక యంత్రాంగాన్ని ప్రభుత్వం ఆదేశించింది. వేర్పాటువాద మిలిటెంట్ గ్రూప్ బలోచ్ లిబరేషన్ ఆర్మీ ఈ దాడికి బాధ్యత ప్రకటించుకుంది. తాము బందీలుగా తీసుకున్నవారిలో భద్రతా సిబ్బంది కూడా ఉన్నారని తెలిపింది. పక్కా ప్లానింగ్‌తో ఆ గ్రూప్ రైల్వేట్రాక్‌ను పేల్చివేయడంతో జాఫర్ ఎక్స్‌ప్రెస్ నిలిచిపోయింది. దాంతో మిలిటెంట్లు వెంటనే రైలును తమ నియంత్రణలోకి ..మిగతా 2లో

## మోదీకి మారిషస్‌లో అత్యున్నత పురస్కారం



న్యూఢిల్లీ మార్చ్ 11 (నిఘా న్యూస్): మారిషస్ పర్యటనలో భారత ప్రధాని నరేంద్ర మోదీకి అరుదైన గౌరవం దక్కింది. ఆయనకు మారిషస్ అత్యున్నత పురస్కారాన్ని ఆ దేశ ప్రధాని నవీన్ చంద్ర రాముూలమ్ ప్రకటించారు. దీంతో ఈ అత్యున్నత పురస్కారం అందుకోన్న తొలి భారతీయ ప్రధానిగా మోదీ నిలిచారు. ఇప్పటివరకు ప్రధాని మోదీకి 21 అంతర్జాతీయ పురస్కారాలు లభించాయి.

## ఉప్పల్-ఘట్కేసర్ మధ్య ఐటీ కారిడార్

రాష్ట్రాన్ని దివాలా తీయించిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుంది

జీహెచ్ఎంసీలో రూపాయి లేకుండా దివాలా తీయించారు

ఉప్పల్-నారపల్లి ఫ్లైఓవర్‌ను త్వరలో పూర్తి చేస్తాం

తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

2



## పిల్లలను చంపి... ఉరేసుకున్న దంపతులు



ఆర్థిక బాధలతో కుటుంబం ఆత్మహత్య

ఒకే కుటుంబంలో నలుగురి మృత్యువాత

హైదరాబాద్ హబ్సీగూడలో ఘటన

హైదరాబాద్ మార్చి11(నిఘా న్యూస్): అప్పుల భారం తట్టుకోలేక ఓ కుటుంబం ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపింది. రియల్ వ్యాపారంలో వచ్చిన అప్పులు తట్టుకోలేక ఓ వ్యక్తి పిల్లలను చంపి భార్యతో సహా తానూ ఆత్మహత్య చేసుకున్నారు. కూతురు, కుమారుడిని చంపిన అనంతరం దంపతులు ఉరేసుకున్న సంఘటన హైదరాబాద్ లోని హబ్సిగూడలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కల్వకుర్తికు చెందిన చంద్రశేఖర్ రెడ్డి(45) తన భార్య కవిత(35), కుమారుడు విశ్వాన్ రెడ్డి(14), కుమార్తె శ్రీతరెడ్డి(15)లతో కలిసి ..మిగతా 2లో



## మీరంతా రండి ... నేనూ అసెంబ్లీకి వస్తున్న: కేసీఆర్

కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు కోసం పోరాటం

ప్రభుత్వ తీరును సహేతుకంగా ఎండగడదాం

బీఆర్ఎస్ఎల్పీ సమావేశంలో కేసీఆర్ ఆదేశాలు

హైదరాబాద్ మార్చి 11(నిఘా న్యూస్): బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి, అసెంబ్లీలో విపక్షనేత కేసీఆర్ అసెంబ్లీకి రానున్నారు. నేనూ వస్తున్నా, మీరంతా రావాలి సమస్యలపై పోరాడుదాం అని పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం 9:30 నిమిషాలకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రావాలని సూచించారు. ప్రతిరోజూ అసెంబ్లీకి తప్పకుండా హాజరుకావాలని సూచించారు. అరగంట ముందుగా 9:30 కే అసెంబ్లీకి రావాలని పిలుపునిచ్చారు. మంగళవారం తెలంగాణ ..మిగతా 2లో



## మార్కెట్ ధరలకు అనుగుణంగా పరిహారం చెల్లించాలి

హైదరాబాద్‌లో రోడ్డెక్కిన ట్రిపుల్ ఆర్ బాధిత రైతులు

నేషనల్ హైవే అథారిటీ కార్యాలయం ముందు ధర్నా

2

## రాష్ట్రంలో 125 స్పెషల్ నీడ్స్ పాఠశాలలు

అసెంబ్లీలో వెల్లడించిన మంత్రి లోకేశ్



2

## నేటినుంచి తెలంగాణ అసెంబ్లీ

గవర్నర్ ప్రసంగంతో బడ్జెట్ సమావేశాలు ప్రారంభం

అసెంబ్లీ వద్ద మూడంచెల భద్రతా ఏర్పాట్లు

ప్రభుత్వాన్ని నిలదీసేందుకు బీఆర్ఎస్ సన్నద్ధం

2





## రెండు బైక్‌లను ఢీకొన్న బస్సు

ఐదుగురు వ్యక్తుల దుర్మరణం

2

# మార్కెట్ ధరలకు అనుగుణంగా పరిహారం చెల్లించాలి

### హైదరాబాద్‌లో రోడ్డెక్కిన ట్రిపుల్ ఆర్ బాధిత రైతులు నేషనల్ హైవే అథారిటీ కార్యాలయం ముందు ధర్నా



**హైదరాబాద్ మార్చి11(నిఘా న్యూస్):** ట్రిపుల్ ఆర్‌లో భూములు కల్పోతున్న బాధితులు హైదరాబాద్‌లో రోడ్డెక్కారు. తమను రోడ్డున పడేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లో ఆర్ఆర్ఆర్ బాధితులు ఆందోళనకు దిగారు. భూములు కోల్పోతున్న తమకు న్యాయం చేయాలంటూ బంజారాహిల్స్ రోడ్ నెం 2లోని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా రిజినల్ ఆఫీస్ ముందు ధర్నాకు దిగారు. చౌటుప్పల్, భువనగిరి, గజ్వేల్ ప్రాంతాల నుంచి వచ్చిన ఆర్ఆర్ఆర్ బాధిత రైతులు తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మార్కెట్ విలువ రూ.5 కోట్లకు పైగా ఉంటే ప్రభుత్వం రూ.20 లక్షలు మాత్రమే చెల్లిస్తోందని,తమ భూములకు మార్కెట్ ధరల ప్రకారం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మూడేళ్ళ నుంచి న్యాయం చేయాలని అన్ని ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నా ఎవరు పట్టించు కోవడం లేదని ఆర్ఆర్ఆర్ బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు . మున్సిపాలిటీల మధ్యలో నుంచి కాకుండా ట్రిపుల్ ఆర్ అల్కైన్ మెంట్ మార్చాలని డిమాండ్ చేశారు. వరంగల్ హైవే కోసం, కాళేశ్వరం కాలువల నిర్మాణానికి, ఎలక్ట్రిసిటీ హైటెన్షన్ టవర్స్ కోసం, యాదగిరి గుట్ట రోడ్డు అభివృద్ధి కోసం ప్రభుత్వం ఇప్పటికే తమ భూములు తీసుకుందన్నారు. అభివృద్ధి పేరుతో మళ్లీ తమ భూములను లాక్కుంటే వ్యవసాయం ఎలా చేసుకోవాలని..ఎలా బతకాలని ప్రశ్నించారు. భూముల కోల్పోతున్న బాధిత రైతులకు ప్రత్యామ్నాయం చూపి,సరైన పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో కేంద్ర, రాష్ట్ర భాగస్వామ్యంతో ట్రిపుల్ ఆర్ నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ముందుగా ప్రభుత్వం ట్రిపుల్ నార్త్ పూర్తి చేసేందుకు సిద్ధమైంది. ఇప్పటికే దీనికి సంబంధించిన భూసేకరణ పూర్తయింది. 161.518 కిలోమీటర్ల (ట్రిపుల్ ఆర్ నార్త్) రోడ్డును రూ.7104.06 కోట్లతో నిర్మిస్తున్నారు. 1వ ప్యాకేజీ: గిర్మాపూర్ నుంచి రెడ్డిపల్లి వరకు 34.518 కిలోమీటర్ల నాలుగు వరుసల గ్రీన్ ఫీల్డ్ రహదారిని రూ. 1529.19 కోట్లతో రెండేండ్లలో నిర్మించాలి. ఐదేండ్లు మెయింటెనెన్స్ చేయాలి. 2వ ప్యాకేజీ:ఎ రెడ్డిపల్లి నుంచి ఇస్లాంపూర్ వరకు 26 కిలోమీటర్ల 4 వరుసల గ్రీన్ ఫీల్డ్ రహదారిని రూ.1114.80 కోట్లతో రెండేండ్లలో నిర్మించాలి. ఐదేండ్ల మెయింటెనెన్స్ చేయాలి. 3వ ప్యాకేజీ: ఇస్లాంపూర్ నుంచి ప్రజ్ఞాపూర్ వరకు 23 కిలోమీటర్ల నాలుగు వరుసల గ్రీన్ ఫీల్డ్ రహదారిని రూ.1184.81 కోట్లతో రెండేండ్లలో నిర్మించాలి. ఐదేండ్లు నిర్వహించాలి. 4వ ప్యాకేజీ: ప్రజ్ఞాపూర్ నుంచి రాయగిరి వరకు 43 కిలోమీటర్లు నాలుగు వరుసల గ్రీన్ ఫీల్డ్ రహదారిని 1728.22 కోట్లతో రెండేండ్లలో నిర్మించాలి. ఐదేండ్ల మెయింటెనెన్స్ చేయాలి. 5వ ప్యాకేజీ, రాయగిరి నుంచి తంగడ్ పల్లి వరకు 35 కిలోమీటర్ల నాలుగు వరుసల గ్రీన్ ఫీల్డ్ రహదారిని రూ.1547.04 కోట్లతో రెండేండ్లలో నిర్మించాలి. ఐదేండ్లు నిర్వహించాలి ఈ క్రమంలో ఇప్పటకే భూసేకరణ మొదలయ్యింది. తమకు అన్యాయం చేస్తే ఊరుకునేది లేదని రైతులు హెచ్చరించారు.



## ఉప్పల్-ఘట్కేసర్ మధ్య ఐటీ కారిడార్

**ఉప్పల్, మార్చి 11 (నిఘా న్యూస్):** కేటీఆర్ వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి. ఏదో బట్ట కాల్చి మాపై వేయడం వివేకం అనిపించుకోదు. పదేళ్లు ఒక మంత్రిగా పని చేసిన మీరు హుందాగా వ్యవహరించాలి. లేదంటే ప్రజల్లో మీరే చులకన అవుతారు. రాష్ట్రాన్ని దివాళా తీయించిన ఘనత మీకే దక్కిందని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మంగళవారం ఉప్పల్ వార్డు కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. టీడీఆర్ విషయంలో మాపైన లేని పోనీ నిందలు వేస్తున్నారు. దుష్ప్రచారం చేస్తున్నారని ఈ విషయంలో అక్రమాలు జరిగిందే మీ హయాంలో అని మర్చిపోయారా అని మంత్రి ప్రశ్నించారు. ఓ వైపు అభివృద్ధి మరో వైపు సంక్షేమంపై దృష్టి సారిస్తూనే దివాళా తీసిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నాం, రాష్ట్రాభివృద్ధిలో కలిసి వచ్చే వారిని మేం కలుపుకపోతాం. మాకెలాంటి భేషజాలు లేవని స్పష్టం చేశారు.అసెంబ్లీ సమావేశాలను హుందాగా నడిపించేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. అసెంబ్లీకి రండి. రాష్ట్రాభివృద్ధి కోసం మీ విలువైన సలహాలు, సూచనలు ఇవ్వండి. వాటిని మేం మనస్ఫూర్తిగా స్వీకరిస్తామని అన్నారు.ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా జీహెచ్ఎంసీని దివాళా తీయించారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా హైదరాబాద్ ను అభివృద్ధి చేస్తాం. మెట్రో ను విస్తరిస్తామని వెల్లడించారు.ఉప్పల్ - ఘట్కేసర్ మధ్య ఐటీ కారిడార్ ను అభివృద్ధి చేస్తామని, పేదలకు ఇబ్బంది కలుగకుండా వారికి నష్టం జరగకుండా మూసీ ప్రక్షాళన చేపడతాం అని పేర్కొన్నారు.సాంకేతిక సమస్యలను అధిగమించి "ఉప్పల్ - నారపల్లి" ఫ్లైఓవర్ పనులను త్వరగా పూర్తి చేస్తామని మంత్రి వెల్లడించారు. ఉప్పల్ లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు చేపడతామన్నారు. వేసవిలో హైదరాబాద్ లో మంచి నీటికి కొరత ఏర్పడకుండా యాక్షన్ ప్లాన్ ను సిద్ధం చేశామని, ఢిల్లీ పరిస్థితి హైదరాబాద్ కు రాకుండా, కాలుష్య నివారణకు అన్ని ఆర్టీసీ బస్సులను దశలవారీగా ఎలక్ట్రిక్ బస్సులుగా మారుస్తామని చెప్పారు. ఈ సమావేశంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి, మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి,స్థానిక కార్పొరేటర్ మందముల రజిత రెడ్డి, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి, బన్నాల గీత లతోపాటు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.



## టన్నెల్‌లో కొనసాగుతున్న ఆపరేషన్

### మృత దేహాలను గుర్తించిన క్యాడవర్ డాగ్స్

**నాగర్ కర్నూలు మార్చి11(నిఘా న్యూస్):** ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో రెస్క్యూ ఆపరేషన్ 18వ రోజు కొనసాగుతుంది. మంగళవారం రోబోలతో రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. ఇప్పటికే టన్నెల్‌లోకి అన్వీ రోబో బృందం వెళ్లింది. డేంజర్ జోన్‌లో రోబోలతో తవ్వే ప్రయత్నం చేశారు. క్యాడవర్ డాగ్స్ గుర్తించిన రెండు చోట్ల తవ్వకాలు మొదలు పెట్టారు. కాగా సాయంత్రానికి రెండు మృతదేహాలు వెలికితీసే అవకాశం ఉంది. కేరళకు చెందిన క్యాడవర్ శునకాలు మృతదేహాల ఆనవాళ్లు పసిగట్టాయి. దాంతో ఆ ప్రాంతంలో తవ్వితే ఒకరి మృతదేహం బయటకు తీశారు. అతి కష్టం మీద మరో ఐదడుగులు తవ్వారు. ఇంజనీర్ ఆచూకీని కనుగొన్న ప్రాంతానికి కొంచెం అటు ఇటుగా మరో ముగ్గురు ఉన్నట్లు అనుమానిస్తున్నారు. మరో ఇద్దరి జాడ లభించే అవకాశం ఉంది. మిగిలిన వారు సొరంగం చిట్ట చివరి భాగం దగ్గర టీబీఎం కట్టర్ సమీపంలో చిక్కుకుని ఉండొచ్చని భావిస్తున్నారు. ప్రస్తుతం టన్నెల్‌లో టీబీఎం మిషన్ కట్టింగ్, డీ వాటరింగ్ కొనసాగుతుంది. శ్రీశైలం ఎడమ కాలువ ప్రాజెక్టు టన్నెల్ నిర్మాణ సమయంలో 8 మంది మృత్యువాత పడిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం టన్నెల్‌లో గౌరావ్ పెనిట్రేటింగ్ రాడార్, క్యాడవర్ డాగ్స్ సాయంతో తవ్వకాలు కొనసాగుతున్నాయి. రాడార్, శునకాలు గుర్తించిన ప్రదేశాలను డీ1, డీ2, డీ3 ప్రాంతాలుగా విభజించి అక్కడ తవ్వకాలు చేపట్టారు అధికారులు. ఆదివారం నాడు డీ2 ప్రాంతంలో తవ్వకాలు జరిపిన రెస్క్యూ టీమ్స్ ఓ ఇంజనీర్ మృత దేహాన్ని వెలికి తీశాయి. రెస్క్యూ ఆపరేషన్ కు అడ్డుపడుతున్న టన్నెల్ బోరింగ్ మెషిన్, కట్టింగ్, నీటి తొలగింపు పనులు కూడా నిరంతరం జరుగుతున్నాయి. కార్మికుల భద్రతను దృష్టిలో పెట్టుకుని అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఎంతమాత్రం అలసిపోకుండా, బృందాలు ఎప్పటికప్పుడు తమపనిని చురుకుగా కొనసాగిస్తున్నారు. ఎన్డీఆర్ఎఫ్ , రెస్క్యూ టీమ్స్, పోలీసు విభాగం, ఫోరెన్సిక్, వైద్య బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి.

## రెండు బైక్‌లను ఢీకొన్న బస్సు

### ఐదుగురు వ్యక్తుల దుర్మరణం

**కర్నూలు మార్చి 11(నిఘా న్యూస్):** కర్నూలు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆదోని మండలం జాలిమంచి వద్ద కర్ణాటక ఆర్టీసీ బస్సు అదుపుతప్పి రెండు బైక్‌లను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఐదుగురు మృతిచెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కుప్పగల్ గ్రామానికి చెందిన వీరన్న (25), ఆదిలక్ష్మి (20) ద్విచక్రవాహనంపై వస్తున్నారు. వీరి వెనుక కర్ణాటకకు చెందిన దేవరాజు, నాగరత్న, హేమాద్రి మరో బైక్‌పై వెళ్తున్నారు. ఈ రెండు ద్విచక్ర వాహనాలను కర్ణాటక ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వీరన్న, ఆదిలక్ష్మి, దేవరాజు, నాగరత్న అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్ర గాయాలతో ఉన్న హేమాద్రిని ఆదోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ చనిపోయాడు. సంఘటన స్థలాన్ని ఆదోని డీఎస్పీ పరిశీలించారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు తెలిపారు. ప్రమాదవార్త తెలిసిన వెంటనే మంత్రి ఫరూక్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## రాష్ట్రంలో 125 స్పెషల్ నీడ్స్ పాఠశాలలు

**అమరావతి మార్చి 11(నిఘా న్యూస్):** రాష్ట్రంలో 125 కొత్త స్పెషల్ నీడ్స్ పాఠశాలలను ప్రతిపాదించామని శాసనసభలో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్ వెల్లడిరచారు. స్పెషల్ నీడ్స్ పిల్లలు ఇంట్లో ఉన్నప్పుడు తల్లిదండ్రులు అనేక సమస్యలు ఎదుర్కొంటుంటారని.. వారి అవసరాలను ఆసరాగా తీసుకొని ప్రైవేటు సంస్థలు కొన్ని రూ.50 వేలు కూడా వసూలు చేస్తున్నాయని మంత్రి తెలిపారు. అంశాన్ని శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ప్రస్తావించారు. స్పెషల్ నీడ్స్ పిల్లలకు టీచర్ అండ్ స్టూడెంట్ రేషియోను మెయింటెయిన్ చేయాలని.. అప్పుడే వారి కాళ్లపై వాళ్లను నిలబెట్టడానికి అవకాశమేర్పడుతుందని ఎమ్మెల్యే తెలిపారు.దీనిపై మంత్రి లోకేష్ సమాధానమిస్తూ.. కేంద్ర ప్రభుత్వం రీహాబిలిటేషన్ కౌన్సిల్ ఏర్పాటు చేసి, 21 రకాల దివ్యాంగుల్లో 9 రకాల వారికి స్పెషల్ ఎడ్యుకేషన్ ఇవ్వాలని నిర్ణయించిందన్నారు. వీరి కోసం రాష్ట్రంలో 679 భవిత సెంటర్లు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి సెంటర్‌కు ఇద్దరు ఐఈఆర్ పిల్లలు చొప్పున 1358 మంది టీచర్లు ఉన్నారని తెలిపారు. ఈ సెంటర్లలో 41,119 మంది రిజిస్టర్ చేసుకున్నారన్నారు. కేంద్ర బడ్జెట్‌లో కేటాయించిన నిధుల మేరకు 2025–26కు గాను ప్రతి మున్సిపాలిటీకి ఒక సెంటర్ చొప్పున మరో 125 కొత్త సెంటర్లను ప్రతిపాదించామని చెప్పారు. నూరుశాతం మంజూరవుతాయని బలంగా నమ్ముతున్నామన్నారు. టీచర్- స్టూడెంట్ రేషియో ప్రకారం ప్రైమరీలో 1:10, సెకండరీలో 1: 15 ఉండాలన్నారు. సెకండరీలో రిక్రూట్‌మెంట్ చేయాల్సి ఉందని తెలిపారు. పిల్లలను, వారి కుటుంబాలను ఆదుకోవాలనే లక్ష్యంతో ఉన్నామని స్పష్టం చేశారు. సభ్యులతో ఒక కమిటీ వేసి కొత్త టెక్నాలజీ, టీచింగ్‌పై చర్చించి నిర్ణయం తీసుకుంటామని సభలో మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

## పిల్లలను చంపి... ఉరేసుకున్న దంపతులు

మొదటి పేజీ తరువాయి...

హబ్సిగూడలో ఉంటున్నారు. ఓ ప్రైవేటు కాలేజీలో టీచర్ గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆరు నెలల నుంచి ఉద్యోగం చేయకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎక్కువగా ఉన్నాయి. కుమారుడికి విషమిచ్చి అనంతరం కూతురు ఉరేసి చంపారు. అనంతరం దంపతులు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకన్నారు. ఒయు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సూసైడ్ నోట్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తమ చావుకు ఎవరూ కారణం కాదు అని, వేరే మార్గం లేక తాము ఆత్మహత్య చేసుకున్నామని, క్షమించాలని, కెరీర్ లోనూ. శారీరకంగా, మానసికంగా సమస్యలు ఎదుర్కొంటున్నామని, మధుమెహం, నరాలు, కిడ్నీ సంబంధిత వ్యాధులతో ఇబ్బంది పడుతున్నానని సూసైడ్ నోట్ లో చంద్రశేఖర్ పేర్కొన్నారు. కల్వకుర్తి లో విషాదచాయలు అలుముకున్నాయి. ఒకే కుటుంబంలో నలుగురు చనిపోవడంతో బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు.



## మీరంతా రండి ... నేనూ అసెంబ్లీకి వస్తున్న: కేసీఆర్

మొదటి పేజీ తరువాయి...

భవన్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ఎల్పీలో సమావేశంలో ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. సమావేశాల్లో మాట్లాడే అంశాలపై పూర్తిగా అధ్యయనం చేసి మాట్లాడాలని సూచించారు. ఈ మేరకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కేసీఆర్ దిశానిర్దేశర చేశారు. 'హామీల అమల్లో వైఫల్యంపై ప్రభుత్వాన్ని నిలదీయాలి. బీఆర్ఎస్ హయాంలో చేసిన అప్పులు, సృష్టించిన ఆస్తుల గురించి సుదీర్ఘంగా వివరించాలి. పదేళ్లలో బీఆర్ఎస్ నాలుగు లక్షల కోట్ల అప్పు చేస్తే కాంగ్రెస్ 14 నెలల్లోనే లక్షా 50 వేల కోట్ల అప్పులు చేసింది. అప్పుల విషయంలో కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని బలంగా తిప్పికొట్టాలి. భారీగా అప్పులు చేసినా హామీలు అమలు చేయడం లేదు. రైతుబంధు, సాగునీరు ఇవ్వకుండా రైతులను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ప్రజలు పడుతున్న కష్టాలను, వారి ఆకాంక్షలను అర్థం చేసుకొని వారి గొంతుకగా బీఆర్ఎస్ సభ్యులు ఉభయ సభల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి. గొర్రెల పెంపకం.. చేపల పంపిణీ సమగ్ర అమలు కోసం అసెంబ్లీ మండలిలో ప్రభుత్వాన్ని నిలదీయాలి. బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ రిజర్వేషన్ల బిల్లుకు మద్దతుగా గొంతు వినిపించాలి. రాష్ట్రంలో గురుకుల పాఠశాలలు నిర్వీర్యమౌతున్న తీరుపై మాట్లాడాలి. ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్, డీఏల పెండిరగ్స్, పీఆర్సీ అమలుపై అసెంబ్లీ మండలి వేదికగా ప్రభుత్వాన్ని నిలదీయాలి. మహిళలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని కొట్లాడాలి. ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వం అనుసరిస్తున్న మోసపూరిత వైఖరిని నిలదీయాలి. విద్యార్థుల ఓవర్సీస్ స్కాలర్షిప్ లు విడుదల చేయక పోవడం, వైద్య రంగంలో దిగజారుతున్న ప్రమాణాలు, తదితర ప్రజా సమస్యలు ఎండగట్టాలి. దళిత బంధును నిలిపివేయడం పట్ల ప్రశ్నించాలని మాజీ సీఎం కేసీఆర్ సమావేశంలో తెలిపారు.

## నటుడు పోసానికి భారీ ఊరట

**కర్నూలు మార్చి11 (నిఘా న్యూస్):** నటుడు పోసాని కృష్ణ మురళికి భారీ ఊరట లభించింది. కర్నూలు జే ఎఫ్ సీఎం కోర్టు మేజిస్ట్రేట్ పోసాని కృష్ణ మురళికి బెయిల్ మంజూరు చేశారు. మంగళవారం ఆయనకు బెయిల్ మంజూరు చేశారు. టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు నాయుడు, ఆయన కుమారుడు నారా లోకేష్, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌లను దూషించిన కేసులో పోసాని అరెస్ట్ అయిన సంగతి తెలిసిందే. 2024, నవంబర్ 14వ తేదీన ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ఆదోని త్రీ టౌన్‌లో పోలీస్ స్టేషన్‌లో పోసానిపై జనసేన నేత రేణు వర్మ ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఆయన పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ క్రమంలో మార్చి 5వ తేదీ నుంచి పోసాని కర్నూలు జైలులో ఉన్నారు. సోమవారం పోసాని కస్టడీ పిటిషన్ ను మేజిస్ట్రేట్ డిస్మిస్ చేసింది. తాజాగా బెయిల్ మంజూరు చేసింది. బెయిల్ పిటిషన్ పై సుదీర్ఘ వాదనల తరువాత నిన్న తీర్పు రిజర్వు చేసింది మేజిస్ట్రేట్. మరోవైపు ప్రభుత్వ న్యాయవాదులు బెయిల్ పిటిషన్ ను వ్యతిరేకించారు. పోసానిని మరింత విచారించాల్సి ఉందని, దూషణల వెనుక ఎవరు ఉన్నారో తేలాల్సి ఉందని, కస్టడీకి ఇవ్వాలని పోలీసులు పిటిషన్ వేశారు. సుదీర్ఘ విచారణ అనంతరం మేజిస్ట్రేట్ నిన్ననే కస్టడీ పిటిషన్ డిస్మిస్ చేసింది.

## పాకిస్తాన్‌లో రైలు హైజాక్

మొదటి పేజీ తరువాయి...

తెచ్చుకున్నారు. ప్రయాణికులందరినీ బంధించారు. ఈ దాడిలో ఆరుగురు మిలిటరీ సిబ్బంది మృతి చెందినట్లు బీఎల్ఏ వెల్లడిరచింది. తమపై ఏదైనా మిలిటరీ ఆపరేషన్‌కు ప్రయత్నిస్తే, ప్రయాణికులందరినీ చంపేస్తామని బెదిరించింది. ఈ ఘటనలో రైలు డ్రైవర్ గాయపడినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఘటనాస్థలానికి సహాయక, భద్రతా సిబ్బంది చేరుకున్నట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. బందీలను విడిపించేందుకు పాక్ భద్రతా బలగాలు యత్నిస్తున్నాయి. ఇదిలా ఉంటే బలోచిస్థాన్ వేర్పాటువాదులు పాక్‌లో వరుసగా దాడులకు పాల్పడుతున్నారు. పోలీస్ స్టేషన్లు, రైల్వేలైన్లు, వాహనాలపై దాడులు చేస్తున్నారు. సాయుధులు ప్రధాన హైవేను స్తంభింపజేసి బస్సులో నుంచి ప్రయాణికులను కిందకు దించి వారి గుర్తింపు కార్డులను చూసి మరీ కాల్చిచంపిన ఘటనలు చోటు చేసుకున్నాయి. బలోచ్ ప్రజల స్వయం నిర్ణయాధికారం, పాకిస్థాన్ నుంచి ప్రత్యేక ప్రాంత ఆవిర్భావాన్ని కోరుతూ బీఎల్ఏ 2000 సంవత్సరం ప్రారంభం నుంచి పాక్ సైన్యంపై దాడులకు పాల్పడుతోంది. పాక్‌తో పాటు అమెరికా, యూకే దీన్ని ఉగ్ర సంస్థగా ప్రకటించాయి. బలోచిస్థాన్ ప్రాంతం నైరుతి పాకిస్థాన్, ఆగ్నేయ ఇరాన్, దక్షిణ ఆఫ్ఘనిస్థాన్‌లలో వ్యాపించి ఉంది. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన చైనా–పాకిస్థాన్ ఆర్థిక నడవా బలోచిస్థాన్ ద్వారా వెళ్తుండటం ఈ దాడులకు ప్రధాన కారణం. ఆర్థిక వృద్ధికి సిపెక్ తోడ్పడుతుందని పాకిస్థాన్ ప్రభుత్వం ఆశిస్తుండగా, తమ ప్రాంత వనరులను కొల్లగొట్టడానికి ఇదొక ఎత్తుగడ అని, దీనివల్ల తమకు ఎలాంటి ప్రయోజనం లేదని స్థానికులు భావిస్తున్నారు. సిపెక్‌కు సంబంధించిన ప్రాజెక్టులు, సిబ్బందిపై ముఖ్యంగా చైనీయులపై ఇటీవల దాడులు అధికమయ్యాయి. బలోచ్ వేర్పాటు వాదాన్ని పాకిస్థాన్ ఉక్కుపాదంతో అణచివేస్తుండటంతో పరిస్థితులు మరింత జటిలంగా మారుతున్నాయి. ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ లెక్కల ప్రకారం 2011 నుంచి దాదాపు పదివేల మంది బలోచ్ ప్రజలు అదృశ్యమయ్యారు.

## నేటి నుంచి తెలంగాణ అసెంబ్లీ

**హైదరాబాద్ మార్చి 11(నిఘా న్యూస్)** నేటి నుండి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు భారీగా ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇకపోతే ఇప్పటికే అధికారులతో స్పీకర్ ప్రసాదరావు సమీక్షించారు. పలు సూచనలు చేశారు. అసెంబ్లీ పరిసరాల్లో 144 సెక్షన్ అమల్లోకి వచ్చింది. తొలిరోజు ఉభయ సభల సభ్యులను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగిస్తారు. 13న గవర్నర్ ప్రసంగంపై చర్చ ఉంటుంది. 14న హోలీ సెలవు కారణంగా అసెంబ్లీకి కూడా సెలవు ప్రకటించారు. 15న గవర్ర్ ప్రసంగానికి సిఎం రేవంత్ సమాధానం ఇస్తారు. ఎస్సీ వర్గీకరణ, బిసి బిల్లులతో పాటు అంశాలు చర్చకు రానున్నాయి. కెసిఆర్ తొలిరోజు హాజరవుతారని ఇప్పటికే కెటిఆర్ సమాచారం ఇచ్చారు. అసెంబ్లీ వద్ద మూడంచెల భద్రత ఏర్పాట్లు చేశారు. సమావేశాల సందర్భంగా నిరసనలు, ర్యాలీలు, ధర్నాలకు పోలీసులు అనుమతులు నిరాకరించారు. ఉదయం 11 గంటలకు అసెంబ్లీలో ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగిస్తారు. ఇప్పటికే అన్ని శాఖల ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం, మంత్రుల సమావేశం జరిగింది. ఈనెల 19 లేదా 20న ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క వార్షిక బడ్జెట్ ను ప్రవేశ పెట్టనున్నారు. ఈసారి మూడు లక్షల 20 వేల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టేఅవకాశం ఉంది. మార్చి 29 వరకు అసెంబ్లీ సమావేశాలు కొనసాగించనున్నట్లు సమాచారం. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు ముందు తెలంగాణ భవన్‌లో కేసీఆర్ ఎమ్మెల్యేలతో సమావేశమయ్యారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ అనుసరించాల్సిన వ్యూహం పై ఎమ్మెల్యేలకు దిశా నిర్దేశం చేశారు. బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ పై చర్చ లో ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలని నిర్ణయించారు. ఆరు గ్యారెంటీలకు బడ్జెట్ కేటాయింపులపై ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే విధంగా చర్చలో పాల్గొనాలని కేసీఆర్ సూచించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలిన ఘటన పై ప్రభుత్వ తప్పిదం ఉందంటూ ఎత్తి చూపాలన్నారు. కాళేశ్వరం రిపేర్ చేయక పోవడంతోనే పంటలు ఎండుతున్నాయి అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని బీఆర్ఎస్ ప్లాన్ చేస్తోంది. రాష్ట్రం లోని వివిధ అంశాలపై వాయిదా తీర్మానాలు ఇచ్చి, వాటిపై చర్చకు గట్టిగా పట్టు పట్టాలని ఎమ్మెల్యే లకు కేసీఆర్ సూచించారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న సందర్భంగా రాష్ట్ర శాసన సభ, శాసన మండలి సమావేశాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, లేవనెత్తిన అన్ని ప్రశ్నలకు త్వరితగతిన పూర్తి సమాచారంతో సమాధానాలు పంపాలని, అసెంబ్లీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సి.ఎస్ అధికారులకు సూచించారు.

## చైతన్యం లేకపోతే చట్టాలు వృధానే!

మొదటి పేజీ తరువాయి...

సీఎం చంద్రబాబు అసెంబ్లీలో మాట్లాడుతూ తాను సైతం ఎన్నికల హడావుడిలో ఉండి వైఎస్ వివేకా హత్యపై అర్థం కానీ పరిస్థితి నెలకుందని వివరించారు. హోమ్ మంత్రి, ఉన్నతాధికారులు, డిజిపి ఇంతమంది ఉండి కూడా వైఎస్ వివేకా హత్య అర్థం కాలేదన్నారు. తామంతా తొలుత గుండెపోటు అనుకున్నామని చెప్పారు. వైఎస్ వివేకా కుమార్తె వైఎస్ సునీత పోస్ట్ మార్టం నిర్వహించాలన్నారు. కాబట్టి అసలు విషయం తెలిసిందని చెప్పారు. నా చేతిలో కత్తి ఫోటో పెట్టి నారా సుర రక్త చరిత్ర అని రాయించారన్నారు. తన రాజకీయ జీవితంలో హత్య రాజకీయాలు లేవని ఆయన కుండ బద్దలు కొట్టారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేలు జాగ్రత్త ఉండాలి. లా అండ్ ఆర్డర్ కంట్రోల్ చెయ్యడం ఎమ్మెల్యేల బాధ్యత అని పేర్కొన్నారు. రాజకీయ ముసుగులో ఎదురు దాడి చేస్తే తప్పించు కోలేరు. ప్రేమ పేరుతో మహిళలను ముగ్గులోకి దింపుతున్నారు. ఇలాంటివి సహించేది లేదు.చిన్న చిన్న అమ్మాయిలపై అత్యాచారాలు జరుగుతున్నాయి. ఎక్కడ గంజాయి, డ్రగ్స్ దొరికినా అయిపోతారు జాగ్రత్త అని ఆయన వార్నింగ్ ఇచ్చారు. సమస్యలు చెప్పాలనుకుంటే చెప్పండి. కానీ, రౌడీయిజం చేస్తే ఊరుకోం. శక్తి యాప్ అందరూ ఇన్‌స్టాల్ చేసుకోవాలి. ఒకసారి ఫిర్యాదు చేస్తే పోలీసులు వెంటనే బాధ్యత తీసుకోవాలి. పోలీసులు జాగ్రత్తగా లేకపోతే వారిపై కూడా చర్యలు ఉంటాయి. దిశ యాప్ ఒక దిక్కుమాలిన యాప్,శక్తి యాప్ మహిళలు ఉపయోగించుకోవాలన్నారు. ప్రజల్లో చైతన్యం లేకపోతే చట్టాలు వృథా అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పుకొచ్చారు. ప్రజల్లో చైతన్యం లేకుంటే చట్టాలకు విలువ ఉండదని స్పష్టం చేశారు. ప్రతి మహిళ శక్తి యాప్ ను రక్షణగా వాడుకోవాలని సూచించారు. మహిళల్లో చైతన్యం తెచ్చే బాధ్యత ఎమ్మెల్యేలదేనని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు తెలిపారు. శక్తి యాప్ అత్యంత శక్తివంతంగా రూపొందించామన్నారు. పోలీసులు నిర్లక్ష్యం వహించినా వారి ఫెయిల్యూర్ సైతం రికార్డు అవుతుందని చెప్పారు. ఇలాంటి ఉదంతాలు వెలుగు చూస్తే పోలీసులపైనా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. శక్తి యాప్‌ను వినియోగించుకోవాలని రాష్ట్రంలోని ప్రతీ మహిళనూ కోరుతున్నామన్నారు. శక్తి యాప్‌కు విస్తృతంగా ప్రచారం కల్పించాలని ఈ సందర్భంగా టీడీపీ క్యాడర్‌కు ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు ఎంతో కీలకమన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా విక్రయించారని విమర్శించారు. ఈ వ్యవహారంపై అప్పట్లో అధికార వైసీపీని ప్రశ్నిస్తే, పవిత్ర ఆలయాలుగా భావించే టీడీపీ కార్యాలయలపై దాడులు చేశారని వివరించారు.రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కు పాదం మోపామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఒక్క ఎకరాలో కూడా గంజాయి పడకుండా చూడాలని పేర్కొన్నారు. టెక్నాలజీ ద్వారా గంజాయి డ్రగ్స్ అరికడతామన్నారు. అందుకోసం ఇప్పటికే ఈగల్ టీమ్‌నూ ప్రత్యేకంగా ఏర్పాటు చేశామని వివరించారు. అయితే గంజాయి సాగు చేసే వారికి ప్రత్యామ్నాయం చూపిస్తామన్నారు. రాష్ట్రంలో అసాంఘిక కార్యకలాపాలతోపాటు రౌడియిజాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించని స్పష్టం చేశారు. తమ పిల్లలపై ఎప్పటికప్పుడు దృష్టి పెట్టాలని తల్లిదండ్రులకు ఈ సందర్భంగా ఆయన సూచించారు.



అంబర్ పేట్ డివిజన్ పటేల్ నగర్ లో కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ మంగళవారం పర్యటించారు. పటేల్ నగర్ చౌరస్తాలో పాడైపోయిన విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా ఉందని స్థానిక ప్రజలు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో కార్పొరేటర్ సంబంధిత విద్యుత్ శాఖ అధికారులను సిబ్బందిని అక్కడికి పిలిపించి పాడైపోయిన ఇనుప స్తంభం స్థానంలో కొత్తగా సిమెంట్ స్తంభాన్ని ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కు స్థానికులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బస్తీ ప్రజలు రమేష్ చారి, సంతోష్ చారి, రాధా,శాంతాబాయి, సరస్వతి, రజిని, లక్ష్మీ, బాణమ్మ తదితరులు పాల్గొన్నారు.

*-అంబర్ పేట, మార్చ్ 11 (నిఘా న్యూస్):*

## దళిత బహుజనులు ఆత్మ గౌరవ పోరాటాలకు సిద్ధం కావాలి

### సామాజిక న్యాయ వేదిక జిల్లా అధ్యక్షులు పోరిక సామ్యూల్ నాయక్



**ములుగు, మార్చి 11 (న్యూస్ న్యూస్):** ఎస్సీ ఎస్టీ ,బీసీలు ఆత్మ గౌరవ పోరాటాలు చేయకుండా రాజ్యాధికారం కావాలని కోరుకుంటే అది అసాధ్యమని సామాజిక న్యాయ వేదిక జిల్లా అధ్యక్షులు పోరిక సామ్యూల్ నాయక్ అభిప్రాయం వ్యక్తం చేశారు. 78 ఏండ్ల స్వతంత్ర భారతంలో బీసీల గొంగడి ఎక్కడ వేసినది అక్కడే అన్న చందంగా ఉన్నది.దేశంలో 90 శాతం జనాభా గల దళిత బహుజన వర్గాలు బ్రతుకు తెరువు పోరాటం తప్ప రాజ్యాధికార పోరాటం చేయలేదు.బీసీలు అంబేద్కర్ ను తమ నాయకులుగా భావించలేదు దళిత గిరిజనులను అంటరాని వారిగానే చూసారు. మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ముందు కూడా బీసీ యుద్ధ భేరి పేరుతో సభ నిర్వహించి కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఆరువేల ఓట్లు నమోదు చేసి మా హవా నడుస్తుంది గెలుస్తామని విర్ర వీగినా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ లు,కర్రు కాల్చి వాత పెట్టిన సంగతి అందరికీ తెలిసిందే.ఇప్పటికైనా బీసీలు రాజ్యాధికారానికి రావాలంటే ఎస్సీ, ఎస్టీ,బీసీ లు కలిసి ఆత్మ గౌరవ పోరాటాలు చేయాలని న్యాయ వేదిక ములుగు జిల్లా అధ్యక్షులు పోరిక సామ్యూల్ నాయక్ సూచించారు.

## రహదారికి మరమ్మతులు చేయండి




**నారాయణపేట, మార్చ్ 11 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని నల్లగట్టు నుంచి కృష్ణ కు వెళ్లే బీటీ రోడ్ రోడ్డు పైన గుంతలు పడిన చోట గుత్తి దారు కంకర నింపి వదిలేశారు. వాహన దారులకు కంకల్ రోడ్డు పైన ఏడం వలన ఇబ్బందికరంగా మారినది. ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు త్వరలో రహదారులకు మరమ్మత్తులు చేసి వాహన దారులకు వాహనదారలకు ఇబ్బందులు లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.

## డిగ్రీ కళాశాలలో కంపెనీ సెక్రటరీ కోర్స్ తో కెరీర్ పై సదస్సు



**ఉప్పల్, మార్చి 11 (నిఘా న్యూస్):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ లో మంగళవారం కామర్స్ విభాగం వారు కంపెనీ సెక్రటరీ కోర్స్ ద్వారా విద్యార్థులకు లభించే ఉపాధి అవకాశాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ సభాధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిఎస్ఐ హైదరాబాద్ చాప్టర్ నుండి రిసోర్స్ పర్సన్ గా విచ్చేసిన కంపెనీ సెక్రటరీ ఇ.ఎస్.పి. విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ కంపెనీ సెక్రటరీ కోర్సు చేసిన వారికి ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో, ఆర్థిక సంస్థలు, బ్యాంకులు, వృత్తిపరమైన మధ్యవర్తిత్వంలో ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. స్వయం ఉపాధే కాకుండా కార్పొరేట్ కంపెనీలు, సంస్థలలో ఉద్యోగాలు,లీగల్ కౌన్సెలర్‌గా, హ్యూమన్ రిసోర్స్ గా, మేనేజర్‌గా, లీగల్ మేనేజర్‌గా ఉపాధి అవకాశాలు లభిస్తాయని అవగాహన కల్పించారు. కార్యక్రమ సమన్వయ కర్త వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి డా.సిహెచ్ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో న్యాయ సలహాదారులుగా, బోధకులుగా పని చేయవచ్చని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవి ప్రసాద్, డా.ఎన్ రాజశ్రీ, జె.విశ్వనాథ్ కుమార్, డా.ఎస్ యమునా రాణి, డా.వి.చంద్రకళ తదితర అధ్యాపకులు, బి.కాం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

### శ్రీ సత్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మార్వో



**గన్నేరువరం, మార్చి 11 (నిఘా న్యూస్):** గన్నేరువరం మండల కేంద్రంలోని శ్రీ సత్యలక్ష్మి అమ్మ వారిని మంగళ వారం గన్నేరువరం ఎమ్మార్వో ఇప్ప నరేందర్, ఆర్ ఐ రజనీకాంత్ రెడ్డి, ఆర్ ఐ రఘు,జూనియర్ అసిస్టెంట్ చంద్ర రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ స్వప్న,రికార్డు అసిస్టెంట్ బాలరాజు అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం అర్చకులు ఎమ్మార్వోను సన్మానించారు.

# బండబావి స్థలంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం..?

### హెచ్ బీ కాలనీలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్ తో కలిసి ఎల్బీనగర్ జెడ్ సి పర్యటన పర్యటన



**మౌలాలి, మార్చి 11 (నిఘా న్యూస్):** జీహెచ్ఎంసీ కమీషనర్ ఇలంబర్తి ఆదేశాల మేరకు మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ లోని బండబావి ప్రాంతంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ లతో కలిసి ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్ మంగళవారం పర్యటించారు. బండబావి స్థలంలో మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టే అంశాలపై జోనల్ కమిషనర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలపై పూర్తి వివరాలు తెలుసుకున్న జోన్ కమిషనర్ సానుకూలంగా స్పందించి త్వరలోనే కార్యచరణ చేపడుతామని, ప్రణాళిక ప్రకారంగా ముందుకు వెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, ప్రాజెక్ట్ సీ.ఈ. భాస్కర్ రెడ్డి, ఎస్.ఈ. నిత్యానంద, స్పోర్ట్స్ వెంకట్ రెడ్డి, ఈ.ఈ నాగేందర్, ప్రాజెక్ట్ డీ.ఈ. ఉమారాణి, ప్రాజెక్ట్ ఈఈ రోహిణీ, ఏఈఈ భరత్ భూషణ్, డీ.ఈ. రూప, ఏ.ఈ. లింగరావ్, వర్క్ ఇనస్పెక్టర్ శ్రీనివాస్ స్థానిక నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, మధు ముదిరాజ్, భానురి రాకేష్, వేణు గౌడ్, వాసుచారి, శ్యామ్, రాజు, సాయి, నరసింహ గౌడ్, కృష్ణ, బాలయ్య గౌడ్, చారి, నవీన్ గౌడ్, కుమార్, నిసార్ అహ్మద్ గోరి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో పెరిగిన ఇంటి పన్నుల భారం తగ్గించాలి

### జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి

### వైరా మున్సిపాలిటీ వద్ద ధర్నాను జయప్రదం చేయండి



**వైరా, మార్చి 11 (నిఘా న్యూస్):** వైరా మున్సిపాలిటీలో పెరిగిన ఇంటి పన్నుల భారం తగ్గించాలని, జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు కేటాయించాలి. ఇండ్లను నిర్మించాలి. వైరా నియోజకవర్గం కేంద్రంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు డిమాండ్ చేశారు. సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై వైరా మున్సిపాలిటీ వద్ద నేడు చేపట్టిన ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం వైరాలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం, చింతనిప్పు చలపతిరావు మాట్లాడుతూ కేరళ తరహాలో పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయాలని, ఇంటి పన్నులు తగ్గించాలని, డంపింగ్ యార్డ్, రోడ్లు, డ్రైనేజీ నిర్మించాలని, రెషన్ కార్డులు, పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని అన్నారు. చాలి చాలని వేతనాలతో పనిచేస్తూ నిస్వార్థంగా సమాజానికి సేవ చేస్తున్న జర్నలిస్టులను గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం మాయ మాటలతో మభ్యపెట్టి మోసం చెస్తున్నాయని విమర్శించారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తదితర సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ధర్నాలో పార్టీ శ్రేణులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ సభ్యులు గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్ రావు, కొంగర సుధాకర్, షేక్ నాగుల్ పాషా, పైడిపల్లి సాంబశివరావు, రేగళ్ళ మంగయ్య, హరి వేంకటేశ్వరరావు, మాడపాటి మల్లికార్జున్, యనమద్ది రామకృష్ణ, పాసంగులపాటి చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల మీద దాడులు చేస్తే సహించేది లేదు

### బిజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్



**కూకట్ పల్లి, మార్చి 11 (నిఘా న్యూస్):** హిందూ దేవాలయాల మీద దాడులు చేస్తే సహించేది లేదని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ మండిపడ్డారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాంధీనగర్ శివాలయంలోని శివ లింగాన్ని తొక్కి హిందువుల మనోభావాలను, విశ్వాసాన్ని దెబ్బ తిసిన దుర్మార్గులను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని మంగళవారం బీజేవైఎం ఆధ్వర్యంలో ధర్నాకు పిలుపునిచ్చిన నేపథ్యంలో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ ను వారి నివాసం వద్ద అక్రమ అరెస్ట్ చేసి జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ శివాలయం మీద జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. అలాగే ధర్నాకు పిలుపునిచ్చిన బీజేవైఎం, బిజెపి నాయకులను అక్రమ అరెస్టులు చేయడం చేయమైన చర్యగా భావిస్తున్నామన్నారు. మత్తు పదార్థాలకు బానిసై మతిస్థిమితం లేకుండా దొంగతనానికి పాల్పడినట్లుగా పోలీస్ అధికారులు చెప్పడం సిగ్గుచేటు అన్నారు. హిందూ దేవాలయాలపై జరుగుతున్న ప్రతి దాడిలో ఒక కుట్ర కోణం కనపడుతున్నా కూడా పోలీసులు మత్తు పదార్థాలు, మతిస్థిమితం లేకుండా అని చెప్తూ నిందితులకు వత్తాసు పలకడం బాధాకరమైన విషయం అన్నారు. శివలింగం మీద చెప్పులతో తొక్కుతూ దొంగతనానికి పాల్పడిన నిందితుల పేర్లను వెంటనే బయట పెట్టాలని అలాగే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేదంటే ఆందోళన కార్యక్రమాలు తప్పవని పోలీస్ యంత్రాంగాన్ని హెచ్చరించారు. అరెస్టు అయిన వారిలో బిజెపి నాయకులు మహేందర్, పున్నారెడ్డి, సంతోష్, శివ, రమేష్, రాజు తదితరులు ఉన్నారు.

# మహిళలపై హింసను నిలువరించి రక్షణగా నిలబడుదాం


### టీపీసీసీ అధికార ప్రతినిధి, శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం



**కూకట్ పల్లి, మార్చి 11 (నిఘా న్యూస్):** మహిళలపై హింసను నిలువరిద్దాం వారి ఎదుగుదలను ప్రోత్సహించి హక్కులను కాపాడుతూ రక్షణగా నిలబడదామని టిపిసిసి అధికార ప్రతినిధి శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ సత్యం శ్రీరంగం అన్నారు. మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల్లో భాగంగా ఖైత్లాపూర్ లోని చీర్స్ ఫౌండేషన్ లో నిర్వహించిన కార్యక్రమంలో శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం, కో చైర్ పర్సన్ ఇందుమతి శ్రీరంగం పాల్గొని కేక్ కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పిల్లలకి అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ పురుషులతో పాటు అన్ని రంగాల్లో మహిళలది సమాన పాత్ర ఉంటుంది అని చెప్పిన. కుటుంబ అభివృద్ధిలో స్త్రీ పాత్ర త్యాగపూరితమైనదన్నారు. "శక్తి స్వరూపిణి స్త్రీ బహుకృత రూపిణి స్త్రీ.. బహుముఖ ప్రజ్ఞాశాలి స్త్రీ మానవ సృష్టికి మూలకారిణి స్త్రీ అని అన్నారు. తల్లిగా తోబుట్టువుగా భార్యగా బిడ్డగా భిన్నరూపాలలో స్త్రీమూర్తి అందిస్తున్న సేవలు వెల కట్టలేనివి అని తెలిపారు. మహిళామణి లేని ఇల్లు దీపం లేని కోవెల వంటిదని తెలిపారు. ఎక్కడ స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని చెప్పుకొంటుంటామని అది సత్యమన్నారు. స్త్రీలను గౌరవించే చోట శాంతిసౌభాగ్యాలు విలసిల్లుతాయని తెలిపారు. మానవ జాతికి మహిళ ఒక వరం. మహిళాభ్యుదయానికి చిత్తశుద్ధితో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మహిళల అభివృద్ధి, సంక్షేమం కోసం పథకాలు అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మహిళా బంధుగా ఆదరణ పొందుతుందన్నారు. అనంతరం ఇందుమతి శ్రీరంగం మాట్లాడుతూ పరిశుభ్రత జీవన విధానం కావాలన్నారు. యుక్త వయస్సు ప్రారంభంలో ఉన్న బాలికలు తమ శరీరంలో జరుగుతున్న మార్పులను గుర్తించి, వాటి పట్ల అవగాహనా పెంచుకోవాలన్నారు. ఉత్తమ ఆహారపు అలవాట్లు, చక్కటి నిద్ర మానసిక ఆరోగ్యనిస్తాయన్నారు. మహిళలంతా ఆర్థికంగా బలంగా మారడంతో పాటు సామాజిక, రాజకీయ రంగాల్లోనూ ఉన్నత స్థానాలకు చేరాలన్నారు. ఉన్నత భవిష్యత్తు కోసం నిరంతరంగా సాధన చేసి అత్యుత్తమ ప్రగతిని సాధించాలని తెలిపారు. అన్ని రంగాల్లో పురుషులకు దీటుగా రాణించగలమని అతివలు రుజువు చేస్తున్నారని స్పష్టం చేశారు. ఇంటిని చక్కదిద్దడంలోనే కాదు,అంతరిక్షంలోనూ విహరిస్తున్నారని తెలిపారు. దేశ రక్షణలోనూ మేము సైతం అంటూ బాధ్యతలు తీసుకుని, విజయవంతంగా విధులు నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. క్రీడలు, వ్యవసాయం, వైద్యం, విద్య, రాజకీయం. ఇలా ఏ రంగమైనా ఆకాశమే హద్దుగా మహిళలు దూసుకుపోతున్నారని తెలిపారు. యువత ఆకర్షణలతో పేడదోరణి పట్టి భవిష్యత్ నాశనం చేసుకోవద్దని అన్నారు. ఎంచుకున్న లక్ష్యాలపై దృష్టి సారించి లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. విద్యార్థులపై తల్లిదండ్రులు, గురువులు పెట్టుకొన్న ఆశలను నెరవేర్చాలని తెలిపారు. ఆరోగ్యమైన పౌరులు దేశ ప్రగతికి కీలకమన్నారు. మహిళలు ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేడ్చెల్ జిల్లా ఉపాధక్షురాళ్లు జ్యోతి, ఏ, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాళ్లు రామగాళ్ల రమాదేవి, సంధ్య, డివిజన్ ల అధ్యక్షురాళ్లు మారుతీ, పొన్నం రజిత, జోజమ్మ, భారతమ్మ, విజయలక్ష్మి, యమున రాధ, గుండా జ్యోతి, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, ఏఎంసి డైరెక్టర్స్ అరుణ్ గౌడ్, నరేష్, పవన్, మహిళా సీనియర్ నాయకురాళ్లు బండి సుధ, కైలా, కల్పన, నాగ శిరీష, రామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వరాలయ పైకప్పు పునరుద్ధరణ పనులు పూర్తి

### తిరుపతి ఎంపీ గురుమూర్తికి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి కృతజ్ఞతలు



**శ్రీకాళహస్తి, మార్చి 11 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయ పైకప్పునకు నిర్వహించిన పునరుద్ధరణ పనులు సంప్రదాయ పద్ధతుల్లో విజయవంతంగా పూర్తయ్యాయి. 60 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ పునరుద్ధరణ పనులను చేపట్టారు. ప్రత్యేకంగా వర్షపు నీటి లీకేజీని నివారించేందుకు ప్రాచీన, పర్యావరణహిత పద్ధతులలో పనులను చేపట్టారు. తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి విజ్ఞప్తి మేరకు, పూణే వెంకటేశ్వర హేచరీస్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత బి.వెంకటేశ్వరరావు ఐదు కోట్ల వ్యయంతో ఈ పనులను చేపట్టారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ ఆలయ దైవ సాంప్రదాయాలను పరిరక్షించడంలో కీలక పాత్ర పోషించిందని, సుమారు 500 సంవత్సరాల మన్నిక ఉంటుందని ఎంపీ తెలిపారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి భక్తుల తరఫున బి.వెంకటేశ్వరరావు వారి బృందానికి తిరుపతి ఎంపీ గురుమూర్తికి కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా ఈ మహత్తర కార్యానికి మద్దతు అందించిన ఎపిగ్రఫీ డైరెక్టర్ డా.కె.మునిరత్నం రెడ్డికి, దేవస్థానం ఇంజనీరింగ్ అధికారులకు ఈఈ మురళీధర్ రెడ్డి డిఈ శ్రీనివాసులు రెడ్డి, ఏఈ కిషోర్, వర్కింగ్ స్పెక్టర్ ప్రతాప్ స్థపతి కుమార్ ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎంబిబిఎస్ విద్యార్థులకు ఎమ్మెల్యే బాసట

### అభినందించిన మంత్రి శ్రీధర్ బాబు



**ఉప్పల్, మార్చి 11 (నిఘా న్యూస్):** బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎంబీబీఎస్ విద్యార్థులకు చెల్లిస్తున్న ఫీజు చెక్కులను మంత్రి శ్రీధర్ బాబు, 13 మంది ఎంబీబీఎస్ విద్యార్థులకు 5 లక్ష ల 21 వేల రూపాయల చెక్కులు పంపిణీ చేశారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎంబీబీఎస్ సీటు సాధించిన వారికి ఫీజు చెల్లించడం నిజంగా అభినందనీయమని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి వచ్చిన ఆయన ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న బండారి లక్ష్మారెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో ఈనెల 13న జాబ్ మేళా

**ఉప్పల్, మార్చి 11 (నిఘా న్యూస్):** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టి.ఎస్.కె.సి. ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డా. కె. విజయకుమార్ తెలిపారు. ఫాక్స్ కాన్ కంపెనీలో అసెంబ్లింగ్ ఆపరేటర్ ఖాళీలకు ఉద్యోగాలు ఉండగా, ఎస్ఎస్‌సి, ఇంటర్మీడియట్, ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, పీజీ పూర్తిచేసిన అభ్యర్థులు అర్హులని వెల్లడించారు. కళాశాల విద్యార్థులతో పాటు అర్హులైన ఇతర అభ్యర్థులు అధిక సంఖ్యలో హాజర కావాలని కోరారు. అభ్యర్థులు రెజ్యూమేతో పాటు అర్హత పత్రాల అసలు, నకలు ( జిరాక్స్) ధృవ పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ప్రాంగణ నియామక ప్రక్రియలో ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేస్తారు. జాబ్ మేళా ఈనెల 13న 10:30 గంటల నుంచి మధ్యాహ్నం వరకు జరగనున్నది. 18 నుంచి 33 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన అభ్యర్థులు అర్హులు. మరిన్ని వివరాలకు కళాశాల ప్లేస్‌మెంట్ అధికారి డాక్టర్ తిరుపతయ్యను సంప్రదించాలని 9014949542, 9849505956 తెలిపారు. ఈ ప్రాంగణ నియామకం కార్యక్రమం స్థానిక కూరగాయల మార్కెట్ సమీపంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ లో నిర్వహించ బడుతుందని తెలిపారు.

## చివరి ఆయకట్టు వరకు నిరందించాలి

### ఇరిగేషన్ ఈవో కు వినతి పత్రం అందజేత



**ముస్తాబాద్, మార్చి 11 (నిఘా న్యూస్):** ముస్తాబాద్ మండలం తెర్లుమద్ది గ్రామ రైతులతో కలిసి యువ నాయకుడు బైతి నవీన్ ఆధ్వర్యంలో మానేరు కాలువ ద్వారా సాగునీటిని విడుదల చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా నీటిపారుదల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ మానేరు చివరి ఆయకట్టు గ్రామం కావడం వలన సాగు నీరు అందక పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.వారానికి రెండు రోజులు నీరు అందిస్తామని ఇరిగేషన్ అధికారులు చెప్పినా ఫలితం లేదన్నారు.కనీసం ఎనిమిది గంటలు కూడా నీరు పారడం లేదని ఎండాకాలం కావడంతో ఎక్కువ నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ చంద్ర స్వామి ముఖద్వార నిర్మాణానికి విరాళం

### ఉత్తమ్ కుమార్ రెడ్డి యువసేన వ్యవస్థాపకులు తోగాటి వేలాద్రి



**అనంతగిరి, మార్చి 11 (నిఘా న్యూస్):** మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో శ్రీ సీతారామ చంద్ర ముఖ ద్వారమునకు ఉత్తమ్ పద్మావతి రెడ్డి యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు తోగాటి యాలాద్రి గ్రామానికి వచ్చారు. రామాలయ ముఖ ద్వారాన్ని పరిశీలించి తన వంతు ఆర్థిక సాయం చేస్తానని ప్రకటించారు. అనంతరం వేలాద్రి మాట్లాడుతూ ఆధ్యాత్మిక భక్తి వైపు మనసు ఉన్నందున రామాలయం ముఖద్వారణానికి నా వంతు ఆర్థిక సాయం అందజేస్తానని తెలియజేశారు. భవిష్యత్తులో గ్రామంలో దేవాలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు సింగిల్ విండో డైరెక్టర్ బోడపూడి సత్యనారాయణ ముత్తినేని శీను బెల్లంకొండ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## కుమారుడి పెళ్లికి తిరుపతి రెడ్డిని ఆహ్వానించిన కూన



**కూకట్ పల్లి, మార్చి 11 (నిఘా న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డిని శేర్లింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కూన సత్యం గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. తన కుమారుడి వివాహానికి రావలసిందిగా తిరుపతి రెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు. తిరుపతి రెడ్డి ని కలిసిన వారిలో కూన రవీంద్ర గౌడ్, కూన శరత్ గౌడ్, కొడాలి రవి, కలిశి, కూన భారత్ గౌడ్ లు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన పోలీసులు



**చంద్రగిరి, మార్చి 11 (నిఘా న్యూస్) :** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలంలో మంగళవారం ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను సి.ఐ సుదర్శన్ ప్రసాద్ తనిఖీ చేశారు.ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా జరుగుతున్నాయని చెప్పారు.పరీక్ష కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలు చేసినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.వంద మీటర్ల లోపు ఇతరులు ఎవరూ ఉండరాదని పాకాల సి.ఐ సుదర్శన్ ప్రసాద్ హెచ్చరించారు.కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ చాంద్ భాష, సరస్వతి, మహిళ పోలీసులు రమాదేవి,సునీత పాల్గొన్నారు.

## జడ్పిటిసి పద్మజా రెడ్డిని సన్మానించిన మహిళలు



**చంద్రగిరి, మార్చి 11 (కలం నిఘా):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పాకాల జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డిని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మంగళవారం గాదంకి పంచాయతీ బత్తినివారిపల్లికి చెందిన తారాపతి రెడ్డి బ్రదర్స్,కుటుంబ సభ్యులు కలిసి పాకాల జడ్పిటిసి కార్యాలయంలో శ్యాలువా కప్పి,పుష్పగుచ్ఛం ఇచ్చి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఈ.ఓ.పి.ఆర్.డి శశిరేఖ,ఏ.పీ.ఓ కళ్యాణి, సెక్రటరీ పుష్పలత,గాదంకి సచివాలయ మహిళా అధికారులను, సిబ్బందిని శాలువాతో సన్మానించారు. అనంతరం స్వీట్లు బాక్స్ లు పంచిపెట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో బట్టు బాలశేఖర్ రెడ్డి, బట్టు తులసిరెడ్డి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాలను పరిశీలించిన కలెక్టర్

### అడుగంటిన భూ జలాలపై నివేదికకు ఆదేశం



**నారాయణపేట, మార్చ్ 11 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండలం మంది పల్లి గ్రామానికి చెందిన నర్సింహులు అనే రైతు సాగు చేసిన వరి పంటను మంగళవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. ఆ రైతు తన నాలుగు ఎకరాలలో వరి పంట వేయగా ఎకరా వరకు సాగు నీరు లేక ఎండిపోయే దశకు చేరుకుంది. గతేడాది వరి సాగుకు ఎలాంటి సమస్య రాలేదని, ఈ వేసవి కాలం భూగర్భ జలాలు అడుగంటిపోయి బోర్లు వట్టి పోతున్నాయని, వరి పంట ఎండిపోతుందని రైతు నరసింహులు కలెక్టర్ తో ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన కలెక్టర్ జిల్లాలో ఇలాంటి పరిస్థితి ఎక్కడెక్కడ ఉందో క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక ఇవ్వాలని జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్.ఈ. శ్రీధర్, మండల వ్యవసాయ శాఖ అధికారి, ఏఈఓ పాల్గొన్నారు.

## ఎద్దడి నివారణకు పల్లెబాట పట్టిన అధికారులు

### బనగానపల్లెలో పర్యటించిన ఆర్డబ్ల్యూఎస్, డిఈ మధుసూదన్ బృందం

**బనగానపల్లె, మార్చ్ 11 (నిఘా న్యూస్):** బనగానపల్లె నియోజకవర్గంలో ఆర్డబ్ల్యూఎస్ డి.ఈ.మధుసూదన్ సుడిగాలి పర్యటన చేస్తున్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాలలో ఆయన పర్యటిస్తూ ఎక్కడ ఏ గ్రామంలోనైనా నీటి సమస్య రాకుండా గ్రామాలలో పర్యటిస్తూ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లు పంచాయతీరాజ్ అధికారులతో కలిసి సమీక్ష సమావేశాలను నిర్వహించారు. రానున్న వేసవికాలంలో బనగానపల్లె నియోజకవర్గంలో ఎక్కడైనా నీటి సమస్య ఉంటే తన దృష్టికి తీసుకొని రావాలని మధుసూదన్ ప్రజలను కోరారు. ఇంకా త్వరలోనే పైపులైన్ ఏర్పాటు పనులను మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రారంభిస్తామని ఆయన అన్నారు. అటు ప్రజలతో ఇటు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లతో మమేకమై ఆయా మండలాలలో ఎప్పటికప్పుడు నీటి సమస్య ఉన్న ప్రాంతాలలో సమస్యను తెలుసుకుంటూ పరిష్కరించడానికి తనవంతుగా ఆర్డబ్ల్యూఎస్ డి ఈ. మధుసూదన్ ప్రయత్నం చేశారు. త్వరలోనే ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లతో నీటి సమస్యలపై సమావేశాన్ని ఏర్పాటు చేసి చర్చిస్తామని ఆయన అన్నారు.

## హర్యానా వంటకాలు చేసిన విద్యార్థులు




**ఏటూరు నాగారం, మార్చి 11 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఏక్ భారత్ శ్రేష్ట్ భారత్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం విద్యార్థులు హర్యానా ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల హర్యానా వంటకాలు తయారుచేసి ప్రదర్శించారు.కాగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వంటకాల తయారీ విధానం, రుచి గురించి అడిగి తెలుసుకుని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏక్ భారత్ శ్రేష్ట్ భారత్ ఇన్చార్జి సూర్యం, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నిరసన దీక్షలు


- ఎలిస్సీ వర్గీకరణను చట్టబద్ధత చేశాకే ఉద్యోగ పోటీ పరీక్షల ఫలితాలు విడుదల చేయాలి
- ఎమ్మార్పీస్ రాష్ట్ర నాయకులు వావిలాల స్వామి మాదిగ



**ఏటూరు నాగారం, మార్చి 11 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ ఆవరణంలో మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఏంపల్లి జాషువా మాదిగ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు ప్రారంభించారు.అనంతరం వావిలాల స్వామి మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాలలో చట్టబద్ధత చేసి ఇటీవల విడుదల చేసిన గ్రూప్ వన్ ఉద్యోగాలను ప్రభుత్వం వెంటనే నిలిపివేసి,ఉద్యోగ పోటీ పరీక్షల ఫలితాలను విడుదల చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు.అప్పటివరకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా విడుదల చేస్తున్న ప్రకటన నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఏటూరు నాగారం పంచాయతీ ఆవరణలో నిరసన దీక్షలు చేపట్టడం జరిగిందని అదేవిధంగా ఎస్సీ వర్గీకరణ పై స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటకు కట్టుబడి లేకుండా ఉన్నారని అన్నారు. తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ ప్రకారమే ఉద్యోగ నియామకాలు చేపడతామని, అందుకోసం క్యాబినెట్ తీర్మానం మేరకు మార్చి 12 వరకు అసెంబ్లీలో వర్గీకరణ చట్టం చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం,దానిని విడచేయమని పెట్టి నేటి రోజున గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, ఎక్స్టెన్షన్ ఆఫీసర్స్ తదితర పోటీ పరీక్షలకు సంబంధించిన ఫలితాలను విడుదల చేస్తామని టీజీపీఎస్సీ ద్వారా ప్రకటన చేసి మాదిగ, మాదిగ ఉపకులాలకు, ఎస్సీల్లో ఉన్న ఇతర కులాలకు అన్యాయం చేయచూస్తున్నారని, మాలల ఒత్తిడికి తలొగ్గడంకాదు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి వర్గీకరణ ప్రక్రియ పూర్తయ్యేంత వరకు ఉద్యోగ ఫలితాల ప్రకటన, నియామకాలు నిలిపి వేయాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన దీక్ష కార్యక్రమంలో వావిలాల సాంబశివరావు మాదిగ ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు,ఏంపల్లి శంకర్ మాదిగ ఎమ్మార్పీఎస్. జిల్లా నాయకులు దేపాక సతీష్ మాదిగ, జిల్లా నాయకులు గుగ్గిళ్ల సురేష్ మాదిగ, జిల్లా నాయకులు పడుదల సతీష్ మాదిగ, జిల్లా నాయకులు ఏంపల్లి సునీల్ మాదిగ, ఎమ్మార్పీఎస్.మండల సీనియర్ నాయకులు పరికి వేణు మాదిగ, మండల నాయకులు పరికి నర్సింగరావు మాదిగ, నాయకులు ప్రమీల మాదిగ, లక్ష్మీనారాయణ మాదిగ, వావిలాల రాంబాబు మాదిగ, మామిడి లాలయ్య మాదిగ, చింతం సిద్ధు మాదిగ, కోడిపుంజుల సమ్మక్క మాదిగ, మామిడి లక్ష్మి మాదిగ, నిగర కంటి వెంకన్న మాదిగ, ఇల్లందుల సాలక్క మాదిగ, మంతెన కన్నయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# బేడ బుడగ జంగం కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చండి

### లోక్ సభలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి




**న్యూఢిల్లీ, మార్చ్ 11 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ లో అత్యంత వెనుకబడ్డ సంచార జాతి బేడ బుడగ జంగం కులమని కేంద్ర ప్రభుత్వం బుడగ జంగం కులాన్ని షెడ్యూల్ జాతుల జాబితాలో చేర్చి వారికీ న్యాయం చేయాలని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు,డాక్టర్ బైరెడ్డి శబరి లోక్ సభలో కోరారు. మంగళవారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లోక్ సభలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వున్న అత్యంత వెనుకబడిన కులం బేడ బుడగ జంగం కులం అన్నారు. వారికి విద్య, సంక్షేమ పథకాలు అందించి వారికీ మెరుగైన జీవనం కల్పించేందుకు కేంద్రం ఎస్. టీ జాబితాలో చేర్చాలని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ కూడా తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వంకు నివేదించిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. బుడగ జంగంకు గ్రామాల్లో నిషేధం ఉందని, గ్రామాల్లో ఎవరైనా మరణిస్తే ఆ క్రతువు కోసం గ్రామాల్లో కి వచ్చి వెళ్ళుతుంటారని, సంచార జాతిగా, గ్రామాల్లో బుర్రకథలు చెప్పి జీవనం సాగిస్తున్నారని ఆమె వివరించారు. 1976 లో బుడగ జంగం కులాన్ని షెడ్యూల్డ్ కులంలో చేర్చడము జరిగనదని, రాష్ట్ర విభజన తర్వాత వారిని ఎస్ టీ జాబితా నుంచి తొలగించారని. అయితే 2019 – 2023లో బుడగ జంగాలను తిరిగి షెడ్యూల్డ్ జాబితాలో చేర్చాలని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వంకు పంపిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి గుర్తు చేశారు. అత్యంత వెనుకబడ్డ, సంచార జాతిగా ఉన్న బేడ బుడగ జంగం కులాన్ని ఎస్.టీ.జాబితాలో చేర్చి వారికీ విద్య, అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించేలా కేంద్రప్రభుత్వం న్యాయం చేయాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లోక్ సభలో కోరారు.

# మార్చి 14న నిరుద్యోగ వ్యతిరేక సదస్సు

- 200 మంది శత కోటీశ్వరులను తయారు చేసిన బిజెపి
- ఖాళీగా ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్



**కడప, మార్చి 11 (నిఘా న్యూస్):** సిపిఎం జిల్లా కార్యాలయంలో, మార్చి 14వ తేదీ కడపలోని యుటిఎఫ్ ఆఫీస్ నందు జరగబోవు నిరుద్యోగ వ్యతిరేక సదస్సు కరపత్రాలను భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం కడప జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరగనున్నదని, ఈ సదస్సుకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ రాంభూపాల్ హాజరై దేశంలోని వివిధ రాష్ట్రాల్లో నిరుద్యోగ యువతీ, యువకుల సమస్యలను వివరిస్తారని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ తెలిపారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ.రామ్మోహన్, బి.మనోహర్, జిల్లా కమిటీ సభ్యులు బి.దస్తగిరి రెడ్డి, కే.శ్రీనివాసులు రెడ్డి, సిపిఎం సీనియర్ నాయకురాలు ఐ.ఎన్. సుబ్బమ్మ , భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు ఎం.చిన్ని, వి.శివకుమార్ సంయుక్తంగా కరపత్రాలు విడుదల చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ నేడు దేశంలో లోపభూయిష్టమైన విద్యా వ్యవస్థను ప్రతికటించాల్సిన అవసరం ఉందని, దేశ ప్రగతిని అడ్డుకుంటున్న నిరుద్యోగంపై పోరాడాల్సిన తక్షణ కర్తవ్యం నేటి యువత పైన ఉందని, దేశంలోని ఒక్క శాతం సంపన్నులకు దేశ ప్రజల శ్రమతో సృష్టించబడిన సంపదలో 40 శాతం పైగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దోచిపెడుతున్నాయని వారు విమర్శించారు. మోడీ 11 సంవత్సరాల కేంద్ర ప్రభుత్వ పరిపాలనలో 200 మంది శత కోటేశ్వరులను సృష్టించారని, రాష్ట్ర విభజన చట్టంలోని అత్యంత వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలో నిర్మిస్తామని చెప్పిన కడప ఉక్కు ఫ్యాక్టరీ ప్రభుత్వ రంగంలో నిర్మించడానికి ప్రయత్నం చేయలేదని వారు ఎద్దేవా చేశారు. బిజెపి ఎన్నికల వాగ్దానాలు ఏడాదికి కోటి ఉద్యోగాలు, మేకిన్ ఇండియా నినాదం బూటకం అని తేటతెల్లమైందన్నారు. నిరుద్యోగ యువతీ, యువకులు ప్రజా అనుకూల మేధావులు సిపిఎం నిర్వహిస్తున్న నిరుద్యోగ వ్యతిరేక సదస్సుకు హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు.

# శాంతిభద్రతలు నేర నివారణకు కృషి

### కాచిగూడ స్టేషన్ హౌస్ ఆఫీసర్ తల్లోజు జ్యోత్స్న



**కాచిగూడ, మార్చ్ 11 (నిఘా న్యూస్):** కాచిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటానని స్టేషన్ హౌస్ ఆఫీసర్ తల్లోజు జ్యోత్స్న తెలిపారు. కాచిగూడ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గా కొత్తగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మంగళవారం ఆమె 'నిఘా' న్యూస్ తో మాట్లాడారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే, నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అసాంఘిక శక్తులు, రౌడీలు, దొంగతనాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా పెడతామని, ప్రజల సహకారంతో నేరాల నివారణకు కృషి చేస్తామని తెలిపారు. న్యాయం కోసం పోలీస్ స్టేషన్ వచ్చే బాధితులకు పారదర్శకంగా, చట్టప్రకారం తప్పకుండా న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘీక కార్యక్రమాలకు తావులేకుండా చర్యలు తీసుకుంటామని, లా అండ్ ఆర్డర్ కు విఘాతం కలిగిస్తే ఎవరినీ ఉపేక్షించబోమని పేర్కొన్నారు. గంజాయి, నిషేధిత గుట్కా, విదేశీ సిగరేట్ల విక్రయాలు, జూదం వంటి వాటితో పాటు దొంగతనాల నివారణకు పకడ్బంది చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. 2004 బ్యాచ్ చెందిన ఇన్స్పెక్టర్ టి. జ్యోత్స్న గతంలో మహబూబ్ నగర్ జిల్లా గద్వాల రూరల్, నవాబ్ పేట పోలీస్టేషన్లలో ఎస్సైగా బాధ్యతలు నిర్వర్తించారు. 2013లో ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొంది జ్యోత్స్న హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు నిర్వహించారు. బేగంపేట ఉమెన్ పోలీస్ స్టేషన్, సీసీఎస్, ఎస్ బి, భరోసా కేంద్రంతో పాటు మలక్ పేట్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గా విధులు చేపట్టిన ఆమె మొదటి సారిగా లా అండ్ ఆర్డర్ ఇన్స్పెక్టర్ కాచిగూడ పోలీస్ స్టేషన్ కు బదిలీ పై వచ్చారు. కాచిగూడ పోలీస్ స్టేషన్ చరిత్రలో మొదటి మహిళా ఇన్స్పెక్టర్ గా విధుల్లో చేరారు. ఏరియా ప్రజలు, వివిధ పార్టీల నేతలు, పోలీసు అధికారులు, సిబ్బంది అందరి సహకారంతో శాంతిభద్రతల పరిరక్షణ కోసం పాటుపడతానని జ్యోత్స్న వెల్లడించారు. పోలీస్ ఉన్నతాధికారుల సలహాలు, సూచనలతో ముందుకెళ్తానని ఆమె వివరించారు.

## జడ్పీ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించిన మంత్రి పొన్నం



**కోహెడ, మార్చి 11 (నిఘా న్యూస్):** గ్రామంలో ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లడం మానేసి ప్రభుత్వ పాఠశాలలో చదివేలా గ్రామాల్లో తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మను చౌదరి డీఈవో శ్రీనివాస్ రెడ్డి, డిపీవో దేవకి,ఆర్డీవో రామ్మూర్తి, ఎంఈవో పద్మయ్య, ఇన్ఫినెటివ్ విద్యా ఫౌండేషన్ కృష్ణా రెడ్డి, తదితరులు. స్కూల్ లో డ్రింకింగ్ వాటర్, అదనంగా రెండు తరగతి గదులు స్పోర్ట్స్ మెటీరియల్ అవసరముందని మంత్రి దృష్టికి తీసుకొచ్చిన విద్యార్థులు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మీరు కష్టపడి చదువుకుంటే ఉజ్వల భవిష్యత్ ఉంటుంది. ప్రభుత్వం ఇస్తున్న అవకాశాలు ఉపయోగించుకోవాలి గ్రామ పెద్దలు, టీచర్లు అందరూ ఉన్నారు బయటి ప్రైవేట్ బస్సులు బంద్ అయితే విద్యార్థులు అంత ఇక్కడే చదివితే క్లాస్ రూం లు, డ్రింకింగ్ వాటర్ ఫెసిలిటీ, ప్రైవేట్ స్కూల్ లో ఏమున్నాయో అంతకు మించి ఇక్కడ ఏర్పాటు చేస్తాం. సక్సెస్ ఫుల్ స్కూల్ గా ముందుకు పోతుంది. సైన్స్ ల్యాబ్, కంప్యూటర్, రోబోటిక్ ల్యాబ్ ఏర్పాటు చేశాం. లక్ష్యాన్ని నిర్దేశించుకొని చదవాలి స్పోర్ట్స్ సమ్మర్ క్యాంప్ లు ఉంటాయని తెలిపారు.

## శ్రీ చైతన్యకు కరాటే లో జాతీయస్థాయిలో బంగారు పతకం

### పాలకుర్తి కీర్తిని ప్రపంచానికి చాటాలి

### చైతన్యను అభినందించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**వరంగల్, మార్చి 11 (నిఘా న్యూస్):** చదువుతో పాటు క్రీడల్లో సత్తా చాటుతూ పాలకుర్తి కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం పాలకుర్తి ఎమ్మెల్యే, పాలకుర్తి మండలంలోని లక్ష్మీనారాయణ పురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సోషల్ మీడియా ప్రతినిధి గూడ రవీందర్ కూతురు శ్రీ చైతన్య జాతీయస్థాయి కరాటే పోటీల్లో బంగారు పతకం సాధించడం గర్వంగా ఉందని అభినందించి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాభివృద్ధికి క్రీడాకారులను ప్రోత్సహించేందుకు పెద్దపీట వేస్తుందని తెలిపారు. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి శ్రీ చైతన్యకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు శ్రీ చైతన్యను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ పురం కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మజ్జిగ కొమురయ్య గూడ రవీందర్ ఉన్నారు.


## బిక్కవోలు గణపయ్య సమక్షంలో పెన్నుల పూజ



**బిక్కవోలు, మార్చి 11 (నిఘా న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి, బిక్కవోలు గ్రామంలోని శ్రీ లక్ష్మీగణపతి స్వామి వారి ఆలయంలో హైదరాబాద్ వాస్తవ్యులు ఆకెళ్ళ సత్య సూర్యనారాయణ మూర్తి, పద్మావతి దంపతులు బహుమానంగా ఇచ్చిన పెన్నులతో మంగళవారం స్వామివారికి కలముల పూజ కార్యక్రమం నిర్వహించారు పూజ అనంతరం. సదరు పెన్నులను బిక్కవోలు మండలంలో గల 10వ తరగతి విద్యార్థులకు పంపిణీ చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో బిక్కవోలు మండల కూటమి నాయకులు పల్లి శ్రీనివాసరెడ్డి, పాలచర్ల వెంకట శివ ప్రసాద్ చౌదరి, గొర్రెల త్రిమూర్తులు, కార్యనిర్వాహనాధికారి ఆకెళ్ళ భాస్కర్, గొల్లపల్లి చలపతి శర్మ అర్చక, సిబ్బంది ప్రసాద్, రవి, ఈశ్వరరావు రామకృష్ణ పాల్గొన్నారు.

## స్కూల్ బస్ బోల్తా విద్యార్థులకు గాయాలు

### క్షతగాత్రులను పరామర్శించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



**జగ్గంపేట, మార్చి 11 (నిఘా న్యూస్):** జగ్గంపేట మండలం కాండ్రేగుల గ్రామంలో జగ్గంపేట స్వామి వివేకానంద స్కూల్ కు చెందిన బస్సు బోల్తా, బస్సు బోల్తా పడిన సమయంలో 13 మంది విద్యార్థులు బస్సులో ఉండగా 9 మందికి స్వల్ప గాయాలయ్యాయి. హుటా హుటిన జగ్గంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు రావడంతో అందులో ఒక విద్యార్థికి చెయ్యికి తీవ్ర గాయం కావడంతో రాజమండ్రి సాయి హాస్పిటల్ కు తరలించారు. విషయం తెలుసుకున్న కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ హుటా హుటిన జగ్గంపేట ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించి ఆసుపత్రి వైద్యులను మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించారు. బస్సు బోల్తా ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, జీను మణిబాబు, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, మండపాక అప్పన్న దొర, నలమాటి ఆనంద్, కొండ్రోతు శ్రీను, కోడూరి రమేష్, రీసు రమణ, నడ్డచిరంజీవి, చందక శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పారా మెడికల్ పోస్టుల మెరిట్ లిస్టును ప్రకటించాలి

### రాజకీయ ఒత్తిళ్లతో కాకుండా మెరిట్ ప్రకారం ఎంపిక చేయాలి

### బీఎస్పీ వరంగల్ జిల్లా అధ్యక్షులు బి.నాగరాజు



**వరంగల్, మార్చ్ 11 (నిఘా న్యూస్):** వరంగల్ జిల్లాలో నర్సంపేట లోని మెడికల్ కాలేజ్ లో పారామెడికల్ పోస్టులు 64 నోటిఫికేషన్ గత సంవత్సరం ఆగస్టులో విడుదలైంది ఆఫ్లైన్ లో నాలుగు వేల మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇంతవరకు వాళ్ల మెరిట్ లిస్టు బయట పెట్టలేదు. ఇప్పుడు సెలక్షన్ లో ఎంపికైన 64 పోస్టుల సెలక్షన్ ఇంతవరకు బయట పెట్టలేదు. రాజకీయ నాయకుల రికమండేషన్ లతో ఎంపిక జరుగుతున్నదని వారు అనుమానం వ్యక్తపరిచారు. ఎంపిక చేసిన వారి మెరిట్ లిస్ట్ ఆన్లైన్ గూగుల్ లో పెట్టవలసిందిగా బీఎస్పీ వరంగల్ జిల్లా అధ్యక్షులు బాస్కె నాగరాజు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్ను అనిల్ కుమార్ వరంగల్ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.

# హెూలీ రంగుల్లో హానికరమైన రసాయనాలు

- కళ్ల సంరక్షణ కోసం జాగ్రత్తలు తీసుకోవాలి
- కంటి వైద్య నిపుణులు డాక్టర్.ఎ.సవిత



**హైదరాబాద్, మార్చి 11 (నిఘా న్యూస్):** దేశవ్యాప్తంగా ఉత్సాహంగా జరుపుకునే పండుగలలో హెూలీ పండుగ ఒకటని మనకందరికీ తెలిసిన విషయమే. హెూలీ పండుగలో ఒకరిపై ఒకరు రంగులు చల్లుకోవడం సర్వ సాధారణమే. అయితే ఈ రసాయనిక రంగుల వలన కలిగే అనారోగ్య సమస్యల గురించి తెలుసుకోవడం అందరికీ అవసరం. ఈ సందర్భంగా నగరంలోని కింగ్ కోటి హైదరాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి కంటి వైద్య నిపుణులు డాక్టర్ ఎ. సవిత మాట్లాడుతూ కింగ్ కోటి హైదరాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేంద్రనాథ్ ఆధ్వర్యంలో కంటి సమస్యలతో కంటి వైద్య విభాగానికి సందర్శించిన ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని వివరించారు. హెూలీ రంగుల్లో సీసం, క్రోమియం, పాదరసం, బట్టలు తయారు చేసే రంగులు తదితర ఆరోగ్యానికి హాని కలిగించే హానికరమైన రసాయనిక పదార్థాలను కలిపి రంగులు తయారు చేస్తారని వారు స్పష్టంగా వివరించారు. పైన సూచించిన పదార్థాలు రంగులో ఉండడం మూలాన కళ్లకు చికాకు కలిగిస్తాయని సూచించారు. కళ్ళు ఎర్రగా మారుతాయని గుర్తు చేశారు. హెూలీ పండుగను పురస్కరించుకుని రంగుల విషయంలో ఆరోగ్య జాగ్రత్తలు పాటించవలసిన అవశ్యకత ఉందని సూచించారు. కళ్ళను సురక్షితంగా కాపాడుకోవాలని వెల్లడించారు. రంగులకు రక్షణగా కళ్ళకు కంటి అద్దాలు వాడడం శ్రేయస్కరమని హితవు పలికారు. అందుకు సురక్షితమైన రంగులను ఉపయోగించాలని పునరుద్ఘాటించారు. సురక్షితమైన రంగులు వాడాలని పేర్కొన్నారు. ప్రకృతి పరంగా లభించే సహజ సిద్ధమైన చెట్లకు లభించే పూలతో తయారుచేసిన సేంద్రీయ రంగులే వాడాలని సూచించారు. కళ్ళను బలమైన ఫ్లాష్ నుంచి రక్షించుకోవడానికి తగిన అద్దాలు సన్ గ్లాసెస్ ధరించడం శ్రేయస్కరం అన్నారు. కళ్ళలో రంగులు వెళ్లకుండా రంగులు చల్లుకోవాలి అని తెలిపారు. ఒకవేళ రంగులు కళ్ళలోకి వెళితే వెంటనే మంచి నీటితో కళ్ళను శుభ్రం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా కంటి వైద్య నిపుణులను సంప్రదించాలని సూచించారు. కళ్ళకు అలసట, అసౌకర్యం కలుగకుండా చూసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని వివరించారు. కళ్లకు సూర్య రష్మి తగలకుండా నీడ ఉన్న ప్రదేశాలలో హెూలీ పండుగ జరుపుకోవాలని కోరారు. ఆరోగ్య జాగ్రత్తలు పాటిస్తూ ప్రజలందరూ హెూలీ పండుగను ఆనందభరితంగా జరుపుకుంటారని ఆకాంక్షించారు.

# కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు జగన్ కు లేదు

### టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి భరత్



**గోకవరం, మార్చి 11 (నిఘా న్యూస్):** ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనప్పటికీ సుపరిపాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి లేదని టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి భరత్ అన్నారు. ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ కు విద్య గురించి మాట్లాడే హక్కు లేదని రాష్ట్రాన్ని, వ్యవస్థని సర్వనాశనం చేసింది మీరు కాదా అని భరత్ అన్నారు. గత ఐదు సంవత్సరాలలో ఒక రోడ్డు గాని, ఒక ప్రాజెక్టు గానీ ఒక పరిశ్రమ కూడా తీసుకురాలేదని, మీ యొక్క ప్రభుత్వంలో ఎన్ని వేల కోట్లు అప్పు లతో ముంచేసిన నిన్ను బెంగళూరు ప్యాలస్ కే ప్రజలు పరిమితం చేశారని తెలిపారు. అప్పుడప్పుడు నేను ఉన్నానని గుర్తు చేయడానికి సోషల్ మీడియాని వాడుకుంటున్నావని తెలిపారు. ప్రతిపక్ష హెూదా లేని నీవు కూటమి ప్రభుత్వం గురించి ఏం మాట్లాడతావని భ్రమలో మునిగి తేలవద్దని ప్రజలు ఎప్పుడో నిన్ను ఛీదరించుకున్నారని అధికారం గురించి ఆశ పెట్టుకోవద్దని భరత్ ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం తక్కువ కాలంలో ఒక ప్రణాళిక బద్ధమైన పాలన అందిస్తుందని నీవు చేసిన అప్పులకు వడ్డీలు కట్టుకుంటూ అభివృద్ధి చూపిస్తూ సంక్షేమాలు అమలు చేయడం అంటే అనుభవం ఉన్న చంద్రబాబుకే చెల్లుతుందని భరత్ అన్నారు. ఈ సమావేశంలో మచ్చ మోహన్, జక్కల చిన్ని, కొల్లపు చంటి, కిరణ్ కుమార్, తేజ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా విధానంలో వ్యాయామ విద్యది కీలక పాత్ర





### డిఆర్ కే రెడ్డి కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ లో స్పోర్ట్స్ మీట్

**పెదపూడి, మార్చి 11 (నిఘా న్యూస్):** కాకినాడ జిల్లా పెదపూడి మండలం గొల్లలమామిడాడ లోని డిఆర్ కే రెడ్డి కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ లో జరిగిన స్పోర్ట్స్ ప్రాజెక్టు మీట్ ను శ్యాం కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ వ్యాయామ విద్యకు రాష్ట్ర ప్రభుత్వం సైతం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని, ఇటీవలే రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వ్యాయామ విద్యకు సంబంధించి కీలకమైన ప్రకటన చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాబోయే కాలంలో వ్యాయామ విద్యకు మంచి భవిష్యత్తు ఉందనే ఆశాభావాన్ని జి. శ్యామ్ కుమార్ వ్యక్తం చేశారు. ఆర్గనైజేషన్ అండ్ అడ్మినిస్ట్రేషన్ ఎలా ఉండాలో ఇటువంటి ప్రాజెక్ట్ మీట్ ల ద్వారా తెలుసుకోవచ్చని ఆయన తెలియజేశారు. గొల్లలమామిడాడ ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు, డి ఆర్ కె రెడ్డి కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డి ఆర్ కె రెడ్డి మాట్లాడుతూ తమ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు భవిష్యత్తులో మంచి క్రీడాకారులను తయారు చేయాలని తద్వారా దేశానికి రాష్ట్రానికి మంచి పేరు తీసుకు రావాలన్నదే తమ కళాశాల ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. డి ఆర్ కె రెడ్డి కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ డాక్టర్ సబ్బెళ్ళ శివన్నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని భావితరాలు ఆరోగ్యంగా ఉండాలంటే "వ్యాయామ విద్యను సాధారణ విద్య"లో తప్పనిసరి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డియల్ రెడ్డి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి. శ్రీనివాస్ రెడ్డి, డీఎస్. జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పి. త్రివేణి, ప్రముఖ వైద్యులు డాక్టర్ కోనాల తమ్మిరెడ్డి, గొల్లలమామిడాడ ఓల్డ్ ప్లేయర్స్ అసోసియేషన్ కార్యదర్శి మండ రాజారెడ్డిలు, ఇల్లపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యా యులు పప్పు శ్రీనివాసరెడ్డిలతో పాటు డిఎల్ రెడ్డి డిగ్రీ కాలేజ్ , డిఎస్ జూనియర్ కాలేజ్, డి ఆర్ కె రెడ్డి కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రాజెక్ట్ మీట్ సందర్భంగా వివిధ క్రీడాంశాలలో నిర్వహించిన పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి జేఎన్టీయూకే అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ జి. శ్యామ్ కుమార్, గొల్లల మామిడాడ ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు, డి ఆర్ కె రెడ్డి కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ సెక్రటరీ, కరస్పాండెంట్ డి ఆర్ కె రెడ్డి బహుమతులు అందజేశారు.

# పారిశుద్ధ్యం నీటి ఎద్దడిపై ఈఓపిఆర్డి సమీక్ష



**పెదపూడి, 11 మార్చి (నిఘా న్యూస్):** కాకినాడ జిల్లా పెదపూడి మండలం పెదపూడి గ్రామపంచాయతీ కార్యాలయంలో మండల నాయకులు పుట్ట గంగాధర్ చౌదరి, ఆరుమిల్లి అమ్మన్న చౌదరి గ్రామ సర్పంచ్ కవల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో పంచాయతీ విస్తరణాధికారి ఎం ఎస్ ఎన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఉషారాణి రెండో పంచాయతీ కార్యదర్శి అనంతలక్ష్మి పంచాయతీ సిబ్బంది మంచినీటి సరఫరా సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఈవోపీఆర్డి మాట్లాడుతూ ప్రతి షాపు వద్ద ప్రత్యేకమైన డస్ట్ బిన్ పెట్టుకోవాలని అలా పెట్టుకోకపోతే క్రింద పారవేసిన ప్లాస్టిక్ వేస్ట్ తీయకూడదని నిర్ణయించారు. అలాగే హెూటల్స్ లో కూడా ప్రత్యేకమైన డస్ట్ బిన్లు ఏర్పాటు చేసుకోవాలని లేనిచో వాటిని ఇక తీయకూడదని కఠినమైన నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. మార్కెట్ నుండి వచ్చే పాడైన కూరగాయలు చెత్త నుండి సంపద కేంద్రానికి తరలించాలని తడి చెత్త సగం ఏరియా వరకు ప్రస్తుతం మోడల్ గా సేకరించాలని నిర్ణయించారు. ప్రతి వీధి కూడా శుభ్రం చేయాలని ప్రతి డ్రైన్ కూడా క్లీన్ చేయాలని ఒక ప్రణాళిక యుక్తంగా పారిశుధ్య పనులు చేపట్టాలని అదేవిధంగా పెదపూడి గ్రామంలో కొత్తపేట ఎస్సీ పేట, వెలంపేటలో ముఖ్యంగా డ్రైనేజీలు శుభ్రం చేయాలని చెత్త తీసుకొనుటకు రెండు ట్రాక్టర్లు ఉపయోగిస్తూ, పాడై పోయిన రిక్షాలను వెంటనే రిపేరు చేయాలని ఆదేశించారు. 20 రోజుల్లో పూర్తిగా ప్రణాళికబద్ధంగా పారిశుధ్య పనులు చేయాలని కార్యదర్శి ఉషారాణి ఆదేశాలు ఇచ్చేలా చేయడం జరిగిందని ఆయన అన్నారు. అదేవిధంగా మంచినీటి కార్మికులతో మాట్లాడుతూ ఎక్కడ లీకేజీలు ఉండరాదని స్వచ్ఛమైన మంచినీటిని సరఫరా చేయాలని రాబోయే ఎండాకాలం ఎక్కడ నీ టి సమస్యలు లేకుండా తగిన ఏర్పాట్లు ఇప్పుడే చేసుకోవాలని అందుకు అవసరమైన క్లోరినేషన్ ట్యాంక్ క్లీనింగ్ లు వెంట వెంటనే చేయాలని గేట్ వాల్ రిపేర్ మోటార్ల రిపేర్ ఇవన్నీ కూడా ముందస్తుగానే ఆర్డబ్ల్యూస్ ఏఈ చే ఎస్టిమేట్లు వేయించుకోవాలని సిబ్బందిని ఈవోపీఆర్ ఆదేశించారు.

# గర్భిణీ మహిళలకు పౌష్టికాహారం అందజేత

### మండల బీసీ సెల్ అధ్యక్షుడు గుంజా గంగారావు



**బెల్లంకొండ, మార్చి 11 (నిఘా న్యూస్):** చంద్రాజు పాలెం పి హెచ్ సి వైద్యాధికారి ఎస్.కె నజీర్ మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపం గా భావించి ఆరోగ్య పరీక్షల కోసం వచ్చిన గర్భిణీలకు ఆహార ప్యాకెట్లను మండల బీసీ సెల్ అధ్యక్షుడు గుంజా గంగారావు అందజేశారు. మండలంలోని చంద్రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతినెల ప్రధానమంత్రి మాతృత్వ సురక్షిత అభియాన్ కార్యక్రమంలో భాగంగా వైద్యాధికారులు గర్భిణీ స్త్రీలకు పిండస్థితి, హిమోగ్లోబిన్ శాతం, పిండ పరిస్థితిని బట్టి అవసరమైతే స్కానింగ్ తీయించడం వంటి పరీక్షలు నిర్వహించి వైద్యం అందిస్తారు. ఈ క్రమంలో సోమవారం పి హెచ్ సి వైద్యాధికారి ఎస్.కె నజీర్ గర్భిణీ స్త్రీలకు పరీక్షలు జరిపారు. పరీక్షలు చేయించుకునేందుకు మండలంలోని సుదూర ప్రాంతాల నుండి సైతం చంద్రాజుపాలెం పి హెచ్ సి కి హాజరవుతారు. వారి వైద్యపరీక్షలు అయ్యేసరికి భోజన సమయం దాటి పోవుతుండటంతో కొందరు మధ్యాహ్న భోజనానికి ఇబ్బందులకు గురవుతున్నారు. మాధవసేవే మానవసేవగా భావించిన మండల బీసీ సెల్ అధ్యక్షుడు గుంజా గంగారావు పౌష్టికాహారంలో భాగంగా తన వంతు సాయంగా సోమవారం భోజన ప్యాకెట్లను అందించారు. వారి దాతృత్వానికి పిహెచ్సి సిబ్బంది గంగారావును అభినందించారు. ఈ కార్య్రమంలో హాస్పటల్ డాక్టర్ నజీర్, మణికుమారి, ఆశావర్కర్లు హాస్పిటల్స్ సిబ్బంది గ్రామపార్టీ అధ్యక్షుడు రాంబాబు తమ్మిశెట్టి వెంకటగిరి ఏసు పాదం మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ లో కాంగ్రెస్, బిఆర్ఎస్ బాహా బాహి



**ఉప్పల్, మార్చి 11 (నిఘా న్యూస్):** ఉప్పల్ లో హై టెన్షన్ నెలకొంది. రంగారెడ్డి ఇన్చార్జ్ మంత్రి శ్రీధర్ బాబు మంగళవారం ఉప్పల్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపనలు చేశారు. రామంతపూర్ లో బిఆర్ఎస్ కాంగ్రెస్ నేతల మధ్య వాగ్వివాదం జరిగింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వర్గీయుల మధ్య వాగ్వాదం జరిగింది. కాంగ్రెస్ జిందాబాద్. రేవంత్ రెడ్డి జిందాబాద్, ఎంపీఆర్ జిందాబాద్ అని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేయడంతో బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు బి ఎల్ ఆర్ జిందాబాద్ కెసిఆర్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టారు. దీంతో అక్కడ హైటెన్షన్ నెలకొంది.

# వాటర్ వర్క్స్ కార్యాలయానికి తాళం

### ప్రజలకు నీరు సరఫరా చేయకుండా అమ్ముకోవడంపై ఆందోళన



**కూకట్ పల్లి, మార్చి 11 (నిఘా న్యూస్):** మూసాపేట డివిజన్ వాటర్ వర్క్స్ కార్యాలయం గేటుకు మూసాపేట డివిజన్ కార్పొరేటర్ మహేందర్ మంగళవారం తాళం వేశారు. బస్తీ వాసులు నీటి ఇబ్బందులు ఎదుర్కొంటుంటే మరోవైపు అధికారులు ట్యాంకర్ల ద్వారా నీటిని విక్రయించవద్దని తాళం వేసినట్లు ఆయన పేర్కొన్నారు. సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ మూసాపేట డివిజన్ లో ఉన్న బస్తీ వాసుల నీటి ఎద్దడి తీరేంతవరకు నీటిని ట్యాంకర్ల ద్వారా విక్రయించవద్దని ఆయన కోరారు. వేసవికాలం ఆరంభంలోని నీటిని విక్రయిస్తే బస్తీ, కాలనీలలో మరింత నీటి సమస్య ఏర్పడి ప్రజలు ఇబ్బందులకు పడతారని అన్నారు. నీటి సమస్యను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాల్సిన అధికారులు కమ్యూనిటీలకు, కాలనీలకు అమ్ముకోవడం ఏంటని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎర్ర స్వామి, రవి గౌడ్, మల్లేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# మహిళా సంఘానికి వాటర్ ఫ్రిడ్జ్ ని అందచేసిన సునీల్



**గన్నేరువరం, మార్చి 11 (నిఘా న్యూస్):** గన్నేరువరం మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి మండల మహిళ సమైక్య సెర్ప్ కార్యాలయానికి వాటర్ ఫ్రిడ్జ్ మహిళా సంఘ సభ్యుల అవసరం నిమిత్తం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి బొడ్డు సునీల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శి శ్రీనాథ్ రెడ్డి, రాపోల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాపోలు నవీన్ ఐకెపి ఏపీఎం లావణ్య, మహిళా సంఘం అధ్యక్షురాలు బద్దం కవిత పుట్ట రేణుక సొల్లు సంపూర్ణ సీసీలు యాదయ్య అవినాష్ వసంత వివో ఏలు బుర్ర శ్రీధర్ వడ్లకొండ పద్మ వివిధ గ్రామాల మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభ్యులు బొడ్డు సునీల్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# గోపరాజు పల్లిలో స్వపరిపాలన దినోత్సవం



**వలిగొండ, మార్చి 11 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని గోపరాజుపల్లి గ్రామంలో మంగళవారం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు స్వ పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు స్వపరి పాలన దినోత్సవంలో భాగంగా కలెక్టర్ గా జిన్నికల సాయి ప్రియ డిఈఓగా సంగిశెట్టి చంద్రం పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా వలమల్ల మనిషా ఉపాధ్యాయులుగా నవ్య సునిక్ష నవీన్ ఉదయ్ కుమార్ గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఉపాధ్యాయురాలు రేవతి అంగన్వాడి టీచర్ మనమ్మ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ రుద్రపెల్లి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ సరుకుల పంపిణీలో అలసత్వం వద్దు



**విశాఖపట్నం, మార్చి 11 (నిఘా న్యూస్):** రేషన్ సరుకులు పంపిణీ వ్యవస్థలో ఎలాంటి జాప్యం లేకుండా లబ్ధిదారులకు సకాలంలో సరుకులు అందజేయాలని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు గంజి మాల దేవి అధికారులను ఆదేశించారు. మంగళవారం విశాఖ నగరంలోని పలు రేషన్ డిపోలు అంగన్వాడీ కేంద్రాలు ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకాల అమలును పరిశీలించి సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు. కంపెనీ ప్రక్రియలో పొరపాట్లు తలెత్తితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సాగునీటి సమస్యపై స్పందించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే

### రైతుల పొలాలకు వెంటనే సాగు నీరు విడుదల చేయాలని విజ్ఞప్తి





**వరంగల్, మార్చి 11 (నిఘా న్యూస్):** పర్వతగిరి మండల కేంద్రంలోని 0.2 పర్వతగిరి రిజర్వాయర్ క్రింద ఉన్న ఆయకట్టు రైతులు నీళ్లు అందడం లేదు. రైతులు వర్ధన్నపేట ఎమ్మెల్యే, కేఆర్ నాగరాజు దృష్టికి తీసుకు రావడంతో వారు వెంటనే స్పందించి రిజర్వాయర్ ను సందర్శించారు. ఇరిగేషన్ శాఖ అధికారులు రైతులు వేసిన పంట పొలాలకు నీళ్ళు అందించలేక జాప్యం చేస్తున్న ఇరిగేషన్ అధికారులను మందలించి, సంబంధిత ఉన్నతాధికారులతో కలెక్టర్ తో ఫోన్ లో మాట్లాడి త్వరగా నీళ్లు అందించేలా కృషి చేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే రైతులతో మాట్లాడుతూ రైతులు ఎవరు ఆందోళన చెందువద్దని కోరారు. త్వరలోనే 0.2 టిఎంసిలో పర్వతగిరి రిజర్వాయర్లు ద్వారా నీళ్ళు అందించే విధంగా సంబంధిత మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈఎంసి దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట టీపీసీసీ లీగల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు మండల పార్టీ అధ్యక్షుడు జటోత్ శ్రీనివాస్ నాయక్, మండల గ్రామ స్థాయి నాయకులు రైతులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో అవినీతి అధికారి



**ఖమ్మం, మార్చి 11 (నిఘా న్యూస్):** కొందరు ప్రభుత్వ ఉద్యోగులకు మంచి జీతభత్యాలు ఉన్నప్పటికీ అదనపు సొమ్ముకు ఆశపడి, అవినీతికి పాల్పడుతూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు అడ్డంగా బుక్ అవుతున్నారు. అయినప్పటికీ తరచుగా ఏదో ఒకచోట ప్రభుత్వ అధికారుల అవినీతి బాగోతం బయటపడుతూనే ఉంది. ఇదే తరహా సంఘటన మంగళవారం ఖమ్మం జిల్లాలో చోటుచేసుకుంది. ఖమ్మం జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ విధులు నిర్వహిస్తున్న భూక్యా సోమ్లా కార్యాలయానికి లైసెన్స్ జిరాక్స్ కాపీ కోసం వచ్చిన వ్యక్తి వద్ద నుంచి రూ.1,500/- లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులు పట్టుకున్నట్లుగా ఏసీబీ డీఎస్పీ వై.రమేష్ తెలిపారు. ఈ విషయం పై కేసు నమోదు చేసిన ఏసీబీ పోలీసులు నిందితున్ని అదుపులోకి తీసుకొని తదుపరి విచారణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

# తొలి ఉద్యమ నాయకురాలు కన్నుమూత



**మోత్కూరు, మార్చి 11 (నిఘా న్యూస్):** మోత్కూర్ మున్సిపాలిటీ లోని ఇందిరా నగర్ కాలనీకి చెందిన తెలంగాణ ఉద్యమ నాయకురాలు, రైతు కూలీ సంఘం ప్రతినిధి,క్రాస్ సొసైటీ రాష్ట్ర మహిళా విభాగం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు కందుకూరి ఐలమ్మ (96) మంగళవారం కన్నుమూశారు. వారి పార్థీవ దేహానికి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు పార్టీ జెండా కప్పి, పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డా.గుర్రం లక్ష్మి నర్సింహ రెడ్డి, మార్కెట్ చైర్ పర్సన్ నూనె ముంతల విమలా వెంకటేశ్వర్లు, సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు,పట్టణ అధ్యక్షులు గుండగోని రామచంద్రు,మార్కెట్ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి,బద్దం నాగార్జున రెడ్డి,అర్ధ ప్రతాప రెడ్డి,గడ్డం సోమనర్సయ్య,గడ్డం రమేష్,జంగా నాగయ్య,చిప్పలపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాలుడి అదృశ్యాన్ని చేధించిన గోకవరం పోలీసులు




**గోకవరం, మార్చి 11 (నిఘా న్యూస్):** గోకవరంలో అదృశ్యం అయిన బాలుడి ఆచూకీని గంటల వ్యవధిలోనే చేధించినట్లు గోకవరం ఎస్సై పవన్ కుమార్ తెలిపారు. గోకవరం గ్రామం, వెలంపేట గీతా మందిర్ కు చెందిన రామోజు దుర్గా వీర వేంకట సంతోష్ ని తల్లిదండ్రులు మందలించారన్న కారణంగా ఇంట్లో ఎవరికీ చెప్పకుండా వెళ్ళిపోయాడు. అంతట బాలుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా బాలుడి ఆచూకీని గంటల వ్యవధిలో కనిపెట్టి, బాలుడిని వారి తల్లిదండ్రులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు. ఈసందర్భంగా ఎస్సై పవన్ కుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల మానసిక స్థితిని అర్థం చేసుకుని, వారికి ధైర్యం చెప్పి, తగిన భరోసా ఇవ్వాలని, పరీక్షల సమయం కావున పిల్లలపై చదువు తాలూకు ఒత్తిడి లేకుండా పిల్లలను ఒక కంట కనిపెడుతూ ఉండాలని కోరారు.



ప్రమాదవశాత్తు మరణించిన 17 వ బెటాలియన్ కమాండెంట్ గంగారాం పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఏ ఎస్పి చంద్రయ్య, డి.ఎస్.పి, చంద్రశేఖరరెడ్డి 1 వ బెటాలియన్ కమాండెంట్ మురళీకృష్ణ, 3వ బెటాలియన్ కమాండెంట్ జమీల్ ఫాష 17వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ సాంబశివరావు, రాందాస్, బెటాలియన్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

*-సిరిసిల్ల, మార్చి 11 (నిఘా న్యూస్):*

## పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం

### ప్రధానోపాధ్యాయులు పప్పు శ్రీనివాస రెడ్డి



**బిక్కవోలు, మార్చి 11 (నిఘా న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం ఇల్లపల్లి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి చదువుచున్న విద్యార్ధినీ విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్నామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పప్పు శ్రీనివాస రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్నామని దీనికి పాఠశాల ఉపాధ్యాయ బృందం సహకరిస్తున్నారని, ఈ విధంగా చేయడం వలన విద్యార్థినీ విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన అన్నారు. గ్రామ పెద్దలు, పాఠశాల శ్రేయోభిలాషులు తణుకు శ్రీధర్, కానాటి అప్పలస్వామి, సాధనాల రాంబాబు, యం. శివరామకృష్ణంరాజు, చిరంజీవి రాజు, సాయరాజు కమిటీ వైస్ చైర్మన్ గుర్రాల సత్యవేణి తదితరులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డిని, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బందిని అభినందించారు. పెద్దలందరూ పాఠశాల అభివృద్ధికి సహకరిస్తామని తెలియజేసారు.

## బెల్ట్ షాపులు నిర్వహిస్తే చర్యలు

### ఎస్ హెచ్ ఓ కొట్టే రిత్విక్ సాయి



**మధిర, మార్చి 11 (నిఘా న్యూస్):** మద్యం బెల్టు షాపులు ఎవరైనా నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ హెచ్ ఓ కొట్టే రిత్విక్ సాయి హెచ్చరించారు. టౌన్ పోలీస్ స్టేషన్ లో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి రిత్విక్ ఐపీఎస్ మాట్లాడుతూ,సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా తెలియనటువంటి వ్యక్తులు బ్యాంకు ఆధార్, ఒటిపి తదితర వివరాలు అడిగితే జాగ్రత్తలు పాటించాలని సూచించారు.అలాగే లైసెన్స్ కలిగిన వైన్స్ షాపులు,బార్ అండ్ రెస్టారెంట్ మినహా మద్యం బెల్టు షాపులు నిర్వహిస్తే చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామన్నారు.వైన్ షాపుల వద్ద వైన్ తాగేటందుకు అదనపు షెడ్యూల్ నిర్మిస్తే వాటిని వెంటనే తొలగించాలన్నారు. పట్టణాల్లో దుకాణ యజమానులు షాపుల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.గంజాయి లేకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నాం అన్నారు.అక్రమ ఇసుక రవాణా చేసే ట్రాక్టర్ ని సీజ్ చేస్తామన్నారు.ఎటువంటి సమాచారం ఉన్న పోలీసులకు తెలపాలని సూచించారు.

## లైవ్ స్టోన్ మైనర్ మైనింగ్ కోసం ప్రజాభిప్రాయ సేకరణ

### పాపాయపాలెంలో పాల్గొన్న ప్రజలు






**బెల్లంకొండ, మార్చి 11 (నిఘా న్యూస్):** బెల్లంకొండ మండలంలోని పాపాయపాలెం పంచాయతీ పరిధిలో సర్వే నెంబర్లు 338- 7-8, 338-7-4, 338-7-5, 338-7-6, 338-7-7,338-7-8 నూతనంగా రాధాకృష్ణ మినరల్స్ ఆధ్వర్యంలో లైవ్ స్టోన్ మైనర్ మైనింగ్ కోసం 6.47 ఎకరాల (2,618 హెక్టార్లు) లో ఏర్పాటు చేసేందుకు పర్యావరణ అనుమతులపై మంగళవారం రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ సదస్సును నిర్వహించారు. ఈ నేపథ్యంలో పాపయ్యపాలెం గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధుల రైతులు యువకులు హాజరై తమ అభిప్రాయాలు వెల్లడించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తోడ్పాటు నఅందించాలని మైనింగ్ కంపెనీలో స్థానిక యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని ఉద్యోగాలు ఇవ్వాలని గ్రామానికి వచ్చి గ్రామానికి వచ్చే రోడ్లు బాగు చేయించాలని పరిసర గ్రామాల్లో భారీ ఎత్తున మొక్కలు పెంచి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. ఆర్డీవో రమణ కాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల అభిప్రాయాలను ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. సమావేశాన్ని అభిప్రాయాలను వీడియో చిత్రికించినట్లు దానిని భద్రపరుస్తున్నట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మురళి రాష్ట్ర కాలుష్య నియంత్రణ అధికారి, తహసిల్దార్ అశ్రపున్నిసా బేగం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ లో ఏసిపి భవనాన్ని ప్రారంభించిన మంత్రి

**హుస్నాబాద్, మార్చి 11 (నిఘా న్యూస్):** శాంతి భద్రతలు ఉన్నప్పుడే రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటు నిస్తుంది. నేరస్తులపై కఠినంగా వ్యవహరించడం, బాధితులకు అండగా నిలవడం ఫ్రెండ్లీ పోలీసింగ్ అర్థమని తెలిపారు. సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీస్ అధికారులు సిబ్బంది శాంతి భద్రతల గురించి అద్భుతంగా పనిచేస్తున్నారని కొనియాడారు. హుస్నాబాద్ పట్టణంలో నూతనంగా నిర్మించిన హుస్నాబాద్ అసిస్టెంట్ కమిషనర్ ఏసీపీ, కార్యాలయాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్, ఎం రమేష్, ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్, జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి, పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతిభద్రతలకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. బాధితులకు సత్వర న్యాయం అందించడానికి పోలీసులు ఎల్లవేళలా ఉండి సేవలు అందించాలని సూచించారు. ప్రజలు ఏ సమస్య ఉన్నా నేరుగా పోలీస్ స్టేషన్ కు వెళ్లి సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నేరస్తులపై కఠినంగా వివరించాలి . బాధితులకు అండగా నిలవాలని సూచించారు. బాధితులు



ఏదైనా సమస్య గురించి పోలీస్ స్టేషన్ కు వస్తే హక్కును చేర్చుకుని సామరస్యంగా సమస్యలు పరిష్కరించి ప్రజల ఆదరాభిమానాలు పొందాలని సూచించారు. ఏసీపీ కార్యాలయం అద్భుతంగా నిర్మించడం జరిగిందన్నారు. రాబోవు రోజులలో పోలీసులు నూతన టెక్నాలజీ ఉపయోగించి విధులు నిర్వహిస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు. శాంతి భద్రతలు సక్రమంగా ఉంటే రాష్ట్ర అభివృద్ధి త్వరగా జరుగుతుందని. హుస్నాబాద్ ఎసిపి కార్యాలయాన్ని 2.84 కోట్లతో నిర్మించడం జరిగిందన్నారు. గ్రౌండ్ ఫ్లోర్ లో ఏసీపి కార్యాలయాన్ని, మొదటి అంతస్తులో ఏసీపీ బస చేయడానికి అన్ని వసతులతో కలిపి నిర్మించడం జరిగిందని తెలిపారు. ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం. రమేష్ మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన ఏసీపీ కార్యాలయాన్ని మంత్రితో ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యాలయం నుండి ప్రజలకు సేవలు అందించడం జరుగుతుందన్నారు. ప్రజలు ఏ సమస్యలు ఉన్న నేరుగా పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసీపీ మధు, గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి, ఎస్బి ఇన్స్పెక్టర్లు కిరణ్, శ్రీధర్, హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, చేర్యాల సీఐ శ్రీను, హుస్నాబాద్ డివిజన్ ఎస్ఐలు, స్థానిక ప్రజా ప్రతినిధులు వివిధ డిపార్ట్మెంట్ అధికారులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెండేళ్లలో ముగ్గురు ఇన్స్పెక్టర్ల నియామకం

### వరుస బదిలీలతో సర్వత్రా చర్చ

### ఇది కాచిగూడ పోలీస్ స్టేషన్ పరిస్థితి




**కాచిగూడ, మార్చి 11 (నిఘా న్యూస్):** కాచిగూడ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గా నియమితులైన అధికారులు పట్టుమని ఆరు నెలలు కూడా విధులు నిర్వహించని పరిస్థితి నెలకొంది. గత రెండేళ్లుగా ఈ పోలీస్ స్టేషన్ కు నలుగురు ఇన్స్పెక్టర్లు నియమితులైన వారు ఆరు నెలల వ్యవధిలోనే బదిలీ కావడం సర్వత్రా చర్చనీయాంశమైంది. గతంలో కాచిగూడ ఇన్స్పెక్టర్ గా పనిచేసిన అధికారి ఒకరు ఏకంగా మూడున్నర సంవత్సరాలు ఇక్కడ విధులు నిర్వహించారు. ఆయన బదిలీపై వెళ్లిన తర్వాత ఏ ఒక్కరు కూడా రెండు సంవత్సరాలు పనిచేయలేదు. గడిచిన రెండు సంవత్సరాలలో కాచిగూడ పోలీస్ స్టేషన్ ను పరిశీలిస్తే ఏకంగా ముగ్గురు ఇన్స్పెక్టర్లు మారి ప్రస్తుతం నాలుగో ఇన్స్పెక్టర్ ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ లను ఉన్నతాధికారులు వెంట వెంటనే బదిలీ చేయడం ఇటు ప్రజల్లో, అటు పోలీసు సిబ్బందిలో చర్చకు దారి తీసింది. రెండు సంవత్సరాలకు ముందు హబీబుల్లాఖాన్ ఏకంగా మూడున్నర సంవత్సరాలు ఇక్కడ బాధ్యతలు నిర్వర్తించారు. కొత్త పోలీస్ స్టేషన్ నిర్మాణం, ప్రారంభోత్సవం ఆయన హాయంలోనే జరిగింది. సుదీర్ఘకాలం పనిచేసిన ఆయన బదిలీపై వెళ్లిన తర్వాత లక్ష్మీకాంత్ రెడ్డి ఇన్స్పెక్టర్ గా వచ్చారు. ఆయన కేవలం 6 నెలలు మాత్రమే విధులు నిర్వహించి బదిలీ అయ్యారు. తర్వాత రామలక్ష్మణరాజు ఇన్స్పెక్టర్ గా వచ్చారు. ఆయన ఎక్కువ కాలం అంటే సంవత్సరం పైగా పని చేసి బదిలీపై వెళ్లారు. ఆ తర్వాత చంద్రకుమార్ ఇన్స్పెక్టర్ గా వచ్చారు. ఈయన ఆరు నెలలు బాధ్యతలు నిర్వహించి బదిలీ అయ్యారు. ప్రస్తుతం తల్లోజు జ్యోత్స్న మహిళా ఇన్స్పెక్టర్ గా ఇక్కడికి వచ్చారు. ఇలా రెండు సంవత్సరాల కాలంలో ముగ్గురు ఇన్స్పెక్టర్లు బదిలీపై వెళ్లిపోగా ప్రస్తుత నాలుగో ఇన్స్పెక్టర్ నియమితులయ్యారు. ఒక్క ఇన్స్పెక్టర్ కూడా రెండు సంవత్సరాలు పని చేయకపోవడం ఏమిటని ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ బదిలీ పరంపరలు చూస్తుంటే కాచిగూడలో ఏమి జరుగుతుందననే గుసగుసలు వినిపిస్తున్నాయి. ఒక స్టేషన్ కు ఇన్స్పెక్టర్ గా వచ్చారంటే కనీసం రెండు సంవత్సరాలు పనిచేయడం పరిపాటి. మరి కాచిగూడ ఇన్స్పెక్టర్లుగా నియమితులైన అధికారులు ఎందుకు రెండు సంవత్సరాలు పాటు పని చేయలేదనే చర్చ జరుగుతుంది.

## అనుమతులు లేని భవనాలకు విద్యుత్ మీటర్లు ఇవ్వద్దు

- పర్మిషన్ లేని సెల్ఫోన్ టవర్ ను అనుమతించం
- ఉప్పల్ డిసి ఆంజనేయులు

**,చిలుకానగర్ మార్చి 11 (నిఘా న్యూస్):** చిల్కానగర్ డివిజన్ లో శివాలయం పక్కన ఏర్పాటు చేస్తున్న సెల్ టవర్ ని వ్యతిరేకిస్తూ బస్తివాసులు కార్పొరేటర్ బన్నాల గీత కార్యాలయానికి విచ్చేసి కార్పొరేటర్ కి సెల్ టవర్ ఏర్పాటు చేసే దాన్ని వ్యతిరేకిస్తూ సెల్ టవర్ ని అక్రమంగా నిర్మిస్తున్నారని దాని తొలగించాలని వారికి విన్నవించుకోవడం జరిగింది. కార్పొరేటర్ గీత స్పందిస్తూ వచ్చిన బస్తీ వాసులతో కలిసి డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు ని కలిసి, అక్రమంగా నిర్మిస్తున్న సెల్ టవర్ ని తొలగించాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది.కార్పొరేటర్ గీత మాట్లాడుతూ పర్మిషన్ లేకుండా ఏర్పాటు చేస్తున్న సెల్ టవర్ ని వెంటనే తొలగించాలని లేని పక్షాన డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలోనే బస్తీ వాసులతో పాటు కూర్చొని నిరసనగా ధర్నా చేస్తానని డిప్యూటీ కమిషనర్ ను హెచ్చరించారు. డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు వెంటనే స్పందిస్తూ సెల్ టవర్ నిర్మిస్తున్న వారిని పిలిపించి వారి వద్దనున్న అనుమతి పత్రాలను పరిశీలిస్తానని తెలుపుతూ అదేవిధంగా టౌన్ ప్లానింగ్ వారికి సెల్ టవర్ నిర్మిస్తున్న భవనం యజమానిని వారి దగ్గర ఉన్న భవన




నిర్మాణ పర్మిషన్ పత్రాలను తెప్పించి పరిశీలించాల్సిందిగా ఆదేశించారు. అదేవిధంగా సెల్ టవర్ నిర్మిస్తున్న భవనానికి అనుమతి గనుక లేకుంటే వెంటనే సెల్ టవర్ ని తొలగిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. విద్యుత్ విద్యుత్ అధికారులతో మాట్లాడుతూ అనుమతి లేని భవనాలకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వకండని తెలుపుతూ, సెల్ టవర్ నిర్మిస్తున్న భవనానికి అనుమతి లేకుంటే వెంటనే విద్యుత్ కనెక్షన్ తొలగించాలని విద్యుత్ అధికారి డిఈ ఆదేశించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ,సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, ఎండి షఫీ, ఎండి గౌస్, శ్యామ్,బంటి గౌడ్, బస్తీ వాసులు ముఖ్యంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాప్రా పాత్రికేయులకు 15 లక్షల బీమా పాలసీ

**కాప్రా, మార్చి 11 (నిఘా న్యూస్):** కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులుగా పటేల్ నరసింహ యాదవ్,దొమ్మాటి కిరణ్ కుమార్,కోశాధికారి యాటరాజు ఆధ్వర్యంలో కాప్రా ప్రెస్ క్లబ్ సభ్యులందరికీ 15 లక్షల రూపాయల వ్యక్తిగత భీమా పాలసీ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. అందులో భాగంగా మొదటి రోజు డిఏఈ కాలనీలోని పోస్ట్ ఆఫీస్ లో 13 మందికి పాలసీలు అందజేశారు. విధి నిర్వహణలో జరగరానిది ఏమైనా జరిగితే పాత్రికేయుల కుటుంబానికి ఈ పాలసీ కొండంత అండగా ఉంటుందని కాప్రా ప్రెస్ క్లబ్ సలహాదారులు ఎంపల్లి పద్మా రెడ్డి, గుమ్మడి హరి ప్రసాదులు అన్నారు.జిల్లాలోని ఏ ప్రెస్ క్లబ్ సైతం ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టిన దాఖలాలు లేవని,కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులుగా బాధ్యతలు చేపట్టిన పటేల్ నరసింహ యాదవ్,దొమ్మటి కిరణ్ కుమార్ తోటి జర్నలిస్టు మిత్రుల సంక్షేమాన్ని కాంక్షిస్తూ కేవలం 20 రోజుల్లోనే ఎన్నో ఎన్నో కార్యక్రమాలు చేపట్టి ఆదర్శంగా నిలిచారని వారు కొనియాడారు. మహిళా జర్నలిస్టు మమత తండ్రి మరణిస్తే ఆ కుటుంబానికి 14 వేల రూపాయల ఆర్థిక సహాయం, ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన కూరెల్లి సంతోష్ కుమార్ గౌడ్ కుటుంబానికి కాప్రా ప్రెస్ క్లబ్ తరపున నిధులు సేకరించి 32 వేల నూట పదహారు రూపాయలు వారి కుటుంబానికి అందజేశారని వారు తెలిపారు.కాప్రా ప్రెస్ క్లబ్ ఆవరణలో ఉచిత హెల్త్ క్యాంపు ఏర్పాటుచేసి 105 మందికి వివిధ రకాల పరీక్షలు నిర్వహించారని,ఉచిత హెల్త్ క్యాంపు



ఏర్పాటుతో ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలతో పాటు డాక్టర్ల సూచనలు సలహాలు, మేలు చేస్తాయని వారు ప్రశంసించారు.కాప్రా ప్రెస్ క్లబ్ ఏర్పాటు నుంచి ఉన్న 79 మంది పాత్రికేయులకు పదిహేను లక్షల రూపాయల వ్యక్తిగత బీమా పాలసీ సౌకర్యాన్ని కల్పించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పటేల్ నరసింహ,దొమ్మాట కిరణ్ కుమార్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్బు ప్రతినిధులు సభ్యులు బెలిదే అశోక్,ముత్యం ముఖేష్ గౌడ్, జి.శ్రీనివాసరావు,గంగి కృష్ణ,కీర్తి శ్రీనివాస్,కే.వెంకటేష్,జి.రామచంద్ర మూర్తి, జి.రోజా రాణి,డి.శ్రీనివాస్,వెంకటపురం రవి, ఆంజనేయులు, ఓ.నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ ఫంక్షన్ హాల్ కోసం నిధులు కేటాయించండి

### ఐటి మంత్రిని కలిసిన స్థానిక బంజారా నేతలు

**ఉప్పల్, మార్చి 11 (నిఘా న్యూస్):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఇంచార్జ్, రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దీల శ్రీధర్ బాబు ఉప్పల్ నియోజకవర్గంలో పర్యటించడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని హబ్సిగూడలోని వెలుగు గుట్టలో నిర్మించబోయే సంత్ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ మినీ ఫంక్షన్ హాల్ కు రెండు కోట్ల నిధులను కేటాయించవలసిందిగా మంత్రిని కోరడం జరిగింది. ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ఉప్పల్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు 30 లక్షలతో సేవాలాల్భవన్ నిర్మించడం జరిగింది. ఆ భవనం చిన్నదవటం వల్ల సుభాష్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కమ్యూనిటీ హాల్ ఎక్స్టెన్షన్ కోసం నిధులు కోరడం జరిగింది.వారు 40 లక్షలు శాంక్షన్ చేయటం జరిగింది. ఈ మొత్తం కూడా సరిపోనందున ఆ ఫండ్స్ ను వాడలేదు. ప్రస్తుత ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మ రెడ్డిని ఎక్కువ ఫండ్స్ కోసం అభ్యర్థించడం జరిగింది . వారు కోటి రూపాయలు సాంక్షన్ చేయిస్తానని వాగ్దానం చేయడం జరిగింది. ఈ నిధులు మినీ ఫంక్షన్ హాల్ కి సరిపోనందున ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డిని ఈ విషయమై కలవగా వారి నాయకత్వంలో కేతావత్ సోమలాల్ మార్గదర్శకత్వంలో దుద్దీల శ్రీధర్ బాబుని కలిసి రెండు కోట్ల నిధులు మంజూరు చేయవలసిందిగా కోరారు. వినతి పత్రాన్ని అందుకున్న మంత్రి సానుకూలంగా స్పందించడం



జరిగింది.తమ ఆఫీసుకు వచ్చి కలవవలసిందిగా కోరడం జరిగింది. వారికి సంత శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ దేవాలయ కమిటీ తరపున ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ వైస్ చైర్మన్ బానోతు పడితియా నాయక్, ధనవత్ మాలు నాయక్ తేజవత్ రాజు నాయక్, తేజావత్ గణేష్ నాయక్,విఠల్ నాయక్ భూక్య కిషన్ నాయక్, ధనావత ధర్మేంద్ర నాయక్ సుమన్ నాయక్ వినోద్ నాయక్, నాయక్ పాల్గొనడం జరిగింది.

## ఇంటి తాళం పగుల గొట్టి బంగారం వెండి ఆబరణాల చోరీ



**అబ్దుల్లాపూర్ మెట్, మార్చి 11 (నిఘా న్యూస్):** ఇంటి తాళం పగులగొట్టి బంగారం, వెండి వస్తువులతో పాటు నగదు చోరీ చేసిన ఘటన మంగళవారం అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధి కవాడిపల్లి గ్రామం ఉదయ గార్డెన్ కాలనీలో నివాసం ఉంటున్న నీరిడు సతీష్ సోమవారం రాత్రి 7 గంటలకు తన ఇంటికి తాళం వేసి వారి స్వంత గ్రామం అయిన జూలూరిలో జరుగుతున్న జాతరికి వెళ్ళి తిరిగి మంగళవారం ఉదయం వచ్చి చూడగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తన ఇంటి తాళాలు పగలకొట్టి లోపల బీరువాలో ఉన్న బంగారం, వెండి వస్తువులు కొంత నగదు దొంగిలించారని సతీష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ అంజిరెడ్డి తెలిపినారు.


## జర్నలిజం వృత్తిలో గూడేపు జగన్ సిల్వర్ జూబ్లీ


### తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సన్మానం



**అబ్దుల్లాపూర్ మెట్, మార్చి 11 (నిఘా న్యూస్):** అబ్దుల్లాపూర్ మెట్ జర్నలిస్టుగా జర్నలిజంలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని పసుమముల గ్రామానికి చెందిన గూడెపు జగన్ గౌడ్ సన్మానం పొందారు. మంగళవారం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్( ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ )రంగారెడ్డి జిల్లా మహాసభ (ప్రగతి రిసార్ట్స్ లో నిర్వహించిన మహా సభ కార్యక్రమంలో మాజీ మీడియా అకాడమీ చైర్మన్ దేవులపల్లి అమర్ చేతులమీదగా సీనియర్ జర్నలిస్ట్ గూడెపు జగన్ గౌడ్ ను సన్మానించారు.ఈ కార్యక్రమలో ఇండియన్ బజర్నలిస్ట్ యూనియన్ జాతీయ కార్యదర్శి వై. నరేందర్ రెడ్డి,తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీ, రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి,రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అన్న ప్రసాదం





**శామీర్ పేట, మార్చి 11 (నిఘా న్యూస్):** శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్నదానం నిర్వహించారు. మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. సికింద్రాబాద్ కు చెందిన మంచాల రవీందర్ - రమాదేవి దంపతులు, వారి కుటుంబ సభ్యులు శ్రీధర - గీత దంపతులు, అర్జున్, ఆర్యన్, గౌతమ్ - వైష్ణవి, అలాగే కొంపల్లి ప్రాంతానికి చెందిన కౌకుట్ల చంద్రమోహన్ రెడ్డి - శ్రీలత దంపతులు, వారి కుటుంబ సభ్యులు అమోగ్ రెడ్డి, హృతికా రెడ్డి, అలాగే బొల్లారం రిసాలాబజార్ రుద్రరాజు - ప్రతిభ దంపతులు, వారి కుటుంబ సభ్యులు శ్రీజన్ - పరిమల దంపతులు, అలాగే అలియాబాద్ గ్రామానికి చెందిన గుత్తికొండ సాయి కృష్ణ వారి కుటుంబ సభ్యులు, ఘట్ కేసర్ కు చెందిన బత్తికాడి స్వామి గౌడ్ - లతా గౌడ్ దంపతులు, వారి కుటుంబ సభ్యులు వర్ష, గౌడ్, కీర్తి గౌడ్, కదరి మల్లికార్జున్ గౌడ్, శైలు గౌడ్ దంపతులు, హరి చందన్ గౌడ్, సిరి చందన్ గౌడ్ లు అన్నదానం చేపట్టారు. ఎల్లమ్మ తల్లి ఆలయానికి విచ్చేసే భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు, ద్విచక్ర వాసులు, తదితరులు అన్న ప్రసాదం స్వీకరించారు.

## కేసులు క్లియర్ చేసి కానిస్టేబుల్ పోస్టులకు రీక్షలు నిర్వహించండి

### "నిరుద్యోగ కానిస్టేబుల్స్ విన్నపం



**తిరుపతి, మార్చి 11 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం కానిస్టేబుల్స్ పోస్టుల భర్తీలో ఆపాదించబడిన కేసులు అన్ని క్లియర్ చేసి త్వరితిగతిన తుది వ్రాత పరీక్షలను నిర్వహించి నిరుద్యోగ కానిస్టేబుల్స్ జీవితాలలో వెలుగు నింపాలని, ఎడ్యుకేషన్ ఐటి మినిస్టర్ నారా లోకేష్ ను, రాష్ట్ర ముఖ్యమంత్రిని నిరుద్యోగ కానిస్టేబుల్స్ యువకులు తవ ఆవేదనను వెల్లుబుచ్చుతూ వేడుకున్నారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో మంగళవారం సాయంత్రం జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో దాదాపు 40 వేలకు పైగా కుటుంబాలు ఈ పోస్టుల బత్తికై ఎదురు చూస్తున్నాయని, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, వారు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. పోలీసు శాఖలో ఖాళీలను భర్తీ చేసే ప్రక్రియలో భాగంగా 2022 నవంబర్ 28న పోలీస్ కానిస్టేబుల్ పోస్టులు భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందన్నారు. దాదాపు రెండు సంవత్సరముల మూడు నెలలు కావస్తున్న ఇంతవరకు భర్తీ చేయకపోవడం మనోవేదంలో కలిగిస్తుంది అన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆరు నెలల లోపు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని సానుకూలంగా స్పందించి తమకు న్యాయం చేయాలని వారు ఈ సందర్భంగా వేడుకున్నారు. అలాగే ఒకే నోటిఫికేషన్కు సంబంధించిన భర్తీ ప్రక్రియలో భాగంగా జనరల్ అభ్యర్థులకు కనీస అర్హత మార్కులు నిర్దేశించి హెూంగార్డు అభ్యర్థులకు కనీస అర్హత మార్పు లేకపోవడం అన్యాయమని హెూంగార్డ్ అభ్యర్థులకు కనీస అర్హత మార్కులు పెట్టారని వారు డిమాండ్ చేశారు. జనరల్ అభ్యర్థులతో పాటు కనీస విద్యార్హత పెట్టాలని వారు కోరారు. ప్రభుత్వం వెంటనే నిరుద్యోగ కానిస్టేబుల్ భర్తీ విషయంలో తుది వ్రాత పరీక్షలు పూర్తి చేయాలని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో కోచ్ కిరణ్ కుమార్ ,సురేష్, హేమాద్రి, హరికృష్ణ ,వెంకటేష్ ,తరుణ్ ,నరేష్ లు పాల్గొన్నారు..

## ఇద్దరు ఎర్రచందనం స్మగ్లర్ల అరెస్ట్

### మోటార్ సైకిల్, లగేజి వాహనాలను సీజ్ చేసిన టాస్క్ ఫోర్స్ పోలీసులు

**తిరుపతి, మార్చి 11 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా భాకరాపేట అటవీ ప్రాంతం లోని దేవరకొండ మెయిన్ రోడ్డు లో 32 ఎర్రనచందనం దుంగలు ఒక మోటార్ సైకిల్ మరో లగేజి వాహనం స్వాదీనం చేసుకొని ఇద్దరు స్మగ్లర్ లను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్ సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ. శ్రీనివాస్, ఆదేశాల మేరకు డీఎస్పీ జి బాలిరెడ్డి మార్గ నిర్దేశకత్వంలో ఆర్ఐ సాయి గిరిధర్ కు చెందిన టీమ్ లోని ఆర్ఎస్ఐ కేఎస్ కె లింగాధర్ స్థానిక ఎఫ్బీఓ వై రాజేశ్ కుమార్ తో కలసి దేవరకొండ వైపు గల అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు అయితే రాబడిన సమాచారం మేరకు తుమ్మచేనుపల్లీ మట్టి రోడ్డు వద్ద కు చేరుకోగా మోటార్ సైకిల్ పై ఒక వ్యక్తి కనిపించాడు.ఆ వాహనాన్ని అనుసరించిన టాస్క్ ఫోర్స్ పోలీసులకు ఒక లగేజి వాహనం కనిపించింది. ఆ వాహనాన్ని చుట్టు ముట్టడంతో అందులోని స్మగ్లర్లు పారిపోయే ప్రయత్నం చేశారు. వారిని వెంబడించిన టాస్క్ ఫోర్స్ పోలీసులు వారిని పట్టుకోగలిగారు. లగేజి వాహనం తనిఖీ చేయగా అందులో 32 ఎర్రచందనం దుంగలు లబించాయి పట్టుబడిన వారిని ఉమ్మడి చిత్తూరు జిల్లా కు చెందిన వారుగా గుర్తించారు. ఎర్రచందనం దుంగలు తో సహ వారిని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీస్ స్టేషన్ కు తరిలించారు. పట్టుబడిన ఎర్రచందనం దుంగలు విలువ రూ. 40 లక్షలు ఉంటుందని అంచనా వేశారు. సీఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు..

## కేసులు క్లియర్ చేసి కానిస్టేబుల్ పోస్టులకు తుది వ్రాత పరీక్షలు నిర్వహించండి..

### "నిరుద్యోగ కానిస్టేబుల్స్ విన్నపం..



**తిరుపతి, మార్చి 11 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం కానిస్టేబుల్స్ పోస్టుల భర్తీలో ఆపాదించబడిన కేసులు అన్ని క్లియర్ చేసి త్వరితిగతిన తుది వ్రాత పరీక్షలను నిర్వహించి నిరుద్యోగ కానిస్టేబుల్స్ జీవితాలలో వెలుగు నింపాలని, ఎడ్యుకేషన్ ఐటి మినిస్టర్ నారా లోకేష్ ను, రాష్ట్ర ముఖ్యమంత్రిని నిరుద్యోగ కానిస్టేబుల్స్ యువకులు తవ ఆవేదనను వెల్లుబుచ్చుతూ వేడుకున్నారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో మంగళవారం సాయంత్రం జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో దాదాపు 40 వేలకు పైగా కుటుంబాలు ఈ పోస్టుల బత్తికై ఎదురు చూస్తున్నాయని, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, వారు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. పోలీసు శాఖలో ఖాళీలను భర్తీ చేసే ప్రక్రియలో భాగంగా 2022 నవంబర్ 28న పోలీస్ కానిస్టేబుల్ పోస్టులు భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందన్నారు. దాదాపు రెండు సంవత్సరముల మూడు నెలలు కావస్తున్న ఇంతవరకు భర్తీ చేయకపోవడం మనోవేదంలో కలిగిస్తుంది అన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆరు నెలల లోపు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని సానుకూలంగా స్పందించి తమకు న్యాయం చేయాలని వారు ఈ సందర్భంగా వేడుకున్నారు. అలాగే ఒకే నోటిఫికేషన్కు సంబంధించిన భర్తీ ప్రక్రియలో భాగంగా జనరల్ అభ్యర్థులకు కనీస అర్హత మార్కులు నిర్దేశించి హెూంగార్డు అభ్యర్థులకు కనీస అర్హత మార్పు లేకపోవడం అన్యాయమని హెూంగార్డ్ అభ్యర్థులకు కనీస అర్హత మార్కులు పెట్టారని వారు డిమాండ్ చేశారు. జనరల్ అభ్యర్థులతో పాటు కనీస విద్యార్హత పెట్టాలని వారు కోరారు. ప్రభుత్వం వెంటనే నిరుద్యోగ కానిస్టేబుల్ భర్తీ విషయంలో తుది వ్రాత పరీక్షలు పూర్తి చేయాలని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో కోచ్ కిరణ్ కుమార్ ,సురేష్, హేమాద్రి, హరికృష్ణ ,వెంకటేష్ ,తరుణ్ ,నరేష్ లు పాల్గొన్నారు..

# ఎమ్మెల్యే బత్తుల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ





### వేలాదిగా కదం తొక్కిన జనసైన్యం

### జనసంద్రంగా మారిన కోరుకొండ, రాజానగరం రోడ్లు

**కోరుకొండ, మార్చి 11 (నిఘా న్యూస్):** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు జనసేన పార్టీ అధ్యక్షులు శ్రవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం పుష్కర కాలం పాటు పోరాటం చేసి సాధించుకున్న విజయాన్ని ప్రతిష్టాత్మకంగా జరుపుకునేందుకు ఈ నెల 14 న పిఠాపురం (చిత్రాడ) జరుపుకోనున్న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకకు మద్దతుగా రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు మాస్ లీడర్ బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో చేపట్టిన "మెగా బైక్ ర్యాలీ" కి విశేష స్పందన లభించింది. ఇందులో భాగంగా సాయంత్రం 4 గంటల నుండి కోరుకొండ మండల జనసేన పార్టీ కార్యాలయం నుండి నియోజకవర్గంలోని నాయకులు, జనసైనికులు, వీర మహిళలు వేలాది బైక్లతో, కార్లతో ర్యాలీగా ప్రజా నాయకులు బత్తుల బలరామకృష్ణ కి ఘన స్వాగతం పలికి పెద్దఎత్తున భారీ బైక్ ర్యాలీగా రాజానగరం మండల జనసేన పార్టీ కార్యాలయం చేరుకున్నారు. రాజానగరం చేరుకోగానే పెద్దఎత్తున బాణసంచా పేల్చుతూ తీన్మార్ డప్పులతో, పూలవర్షం కురిపిస్తూ యువత కేరింతలతో, మహిళల హారతులతో అడుగడుగునా ఎమ్మెల్యే బత్తులకు ఘన స్వాగతం లభించింది. అనంతరం బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ ఈ బైక్ ర్యాలీ చూస్తుంటే ఈ నెల 14 న జరగబోయే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలలో రాజానగరం సత్తా దేశం మొత్తం తెలియజేసేలా ఉంది అనడంలో సందేహం లేదు అని పేర్కొన్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం పుష్కర కాలం పాటు పోరాటం చేసి సాధించుకున్న విజయాన్ని ప్రతిష్టాత్మకంగా జరుపుకునేందుకు ఈ నెల 14 న పిఠాపురం (చిత్రాడ) జరుపుకునే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుక మనందరి పండుగ అని తెలియజేసారు. ఈ బైక్ ర్యాలీని విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు వీరమహిళలు భారీగా పాల్గొన్నారు.

# స్థానిక సమస్యలపై సిపిఎం నేతల పర్యటన

**మొవ్వ, మార్చ్ 11 (నిఘా న్యూస్):** మండలం పెదసనగల్లు గ్రామంలో దళిత పేటలలు పరిశీలించి గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగినది. ప్రధానంగా పంచాయతీ ద్వారా త్రాగునీరు పైపులైను లేనందున మంచినీటికి ఇబ్బందులు పడుతున్నామని వెంటనే పంచాయతీ పైపు లైన్ ద్వారా మంచి నీటి కుళాయిలను ఏర్పాటు చేయాలని, డ్రైనేజీ సౌకర్యం లేక వర్షాకాలం ఇబ్బంది పడుతున్నామని, డ్రైనేజీ సౌకర్యం లేనందునవల్ల కుటుంబాల మధ్య వ్యక్తిగత గొడవలు జరుగుతున్నాయి. పెదసనగల్లు గ్రామంలో జగనన్న కాలనీలో ప్రస్తుతం ఎన్టీఆర్ కాలనీగా పిలవబడుతున్న కాలనీ నందు 90 మందికి 2.3 ఎకరాల్లో మాగాణి భూమి ఒక కుటుంబానికి సెంటున్నర చొప్పున స్థలాలు ఇవ్వడం జరిగింది,లే అవుట్ కూడా ఏర్పాటు చేసినారు. కాలనీలో మౌలిక సదుపాయాలు అయిన రోడ్లు, విద్యుత్ సరఫరా లేనందున ఇప్పటివరకు ఒక లబ్ధిదారుడు మాత్రమే ఇంటిని పూర్తి చేసి ఉన్నారు. కావున కాలనీలో ఇల్లు నిర్మించుకోవడానికి కావలసిన ఇసుక, ఇనుము, సిమెంట్ తదితర వాటిని కాలనీలోకి తీసుకుని వెళ్లటానికి ప్రధాన రహదారి కూడా నిర్మాణం జరగలేదు. వర్షాకాలం వస్తే ఆరు నెలల పాటు మురుగునీరు నిలవ ఉంటుంది. కావున లబ్ధిదారులందరికి ఇచ్చిన స్థలాలు లెవెలింగ్ చేసి మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుచున్నారు. దళితులకు సుమారు 86 సెంట్లు స్మశానం ఉండవలసి ఉండగా కొంతమంది పక్క వారు స్మశానాన్ని 26 సెంట్లు ఆక్రమించినట్లు దళితులు తెలిపారు. ఆక్రమణ గురైన స్మశానం విడగొట్టి ఇవ్వాలని కోరి ఉన్నారు. దళిత పేటకు ప్రవేశించే ప్రధాన రహదారి శిధిలమై ఉన్నది. ఈ రహదారిని దళితపేట నుంచి పెదసన గంటిపాలెం వరకు నిర్మించినట్లయితే రైతాంగానికి మేలు జరుగుతుందని తెలియజేశారు.



దళిత పేటలో డ్రైనేజీ నిర్మించి ఇవ్వాలని కోరారు. తూర్పు దళితపేటలో జుజ్జువరపు ఫిలిప్ ఇంటిపై వెళ్లిన విద్యుత్ వైర్లను తొలగించాలని అధికారులకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ఇంతవరకు తొలగించలేదని ఆవేదన చెందారు. దళితపేటలో సీతువానిగూడెంలో ఉపాధి హామీ పథకంలో పనిచేసిన పేదలకు 8 వారాలు సంబంధించిన బిల్లులు రాలేదని పేదలు తెలియజేసినారు. పై సమస్యలను సంబంధిత అధికారులు స్పందించి దళితపేట వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని లేని పక్షంలో సచివాలయం వద్ద పెద్ద ఎత్తున నిరసన చేపడతామని సిపిఎం పార్టీ మండల నాయకులు డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శీలం నారాయణరావు, పార్టీ సభ్యులు చిగురుపల్లి సుబ్రహ్మణ్యం, పార్టీ సీనియర్ నాయకులు అయినంపూడి వెంకటేశ్వరరావు, గ్రామస్తులు పెదపూడి వెంకటేశ్వరరావు, దిరిశం ఇస్సాకు, పెదపూడి జోసెఫ్, అయ్యంకి ఆనందరావు, పాతూరు సుబ్బులు తదితరులు ఉన్నారు.

# పండ్ల మార్కెట్ లో పోలీస్ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేయాలి



### మార్కెట్ కమిటీ చైర్మన్ చిలక మధుసూదన్ రెడ్డి

**అబ్దుల్లాపూర్ మెట్, మార్చ్ 11 (నిఘా న్యూస్):** బాట సింగారం పండ్ల మార్కెట్ లో పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేయాలని అలాగే మార్కెట్ అనుమతి లేకుండ ఇతర ప్రాంతాల్లో అమ్ముతున్న వారిపై నిఘా వేసి చర్యలు చెప్పట్టాలని కోరుతూ మంగళవారం రాచకొండ కమిష్ నరేట్ పోలీస్ కమిషనర్ జి.సుధీర్ బాబు (ఐపీఎస్)ను గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలక మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో పాలకవర్గం సభ్యులు కోరారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం అధికంగా మామిడి క్రయ విక్రయాలు,నగదు లావాదేవీలు అధికంగా ఉండే అవకాశం ఉన్నందున తాత్కాలిక మార్కెట్ లో దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయని అందుకు ఔట్ పోస్ట్ కావాలని సిపిని కోరగా వెంటనే ఏర్పాట్లు పరిశీలించాలని కింది స్థాయి సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. అదేవిధంగా పండ్ల మార్కెట్ కి వచ్చే దిగుమతులను తగ్గించే విధంగా కొంతమంది బ్రోకర్లతో కుమ్మక్కై బయట ప్రాంతాలలో వ్యాపారం చేస్తూ అమ్ముతున్నారని దీనివలన మార్కెట్ ఆదాయంకి గండి పడుతున్నట్లు తెలిపారు.ఇలాంటి వారిపై నిఘా ఉంచి ఎస్ఓటీ, విజిలెన్స్ వారితో తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్. బాస్కర చారి , కమిటీ సభ్యులు పన్యాల జైపాల్ రెడ్డి , మెగావత్ గణేష్ నాయక్ , చెన్ రెడ్డి రఘుపతిరెడ్డి, దోమలపల్లి అంజయ్య, జిన్నం వెంకటేశ్వర్లు గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# సార్వజనీన శ్రేయోదాయకం శ్రీ మద్రామాయణం

### కమలాపురంలో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు



**కర్నూలు, మార్చి 11 (నిఘా న్యూస్):** యావత్ ప్రపంచంలో సార్వ కాలికమై, సార్వజనీనమై సర్వ జనులకు శ్రేయోమార్గాన్ని చూపించే అత్యుత్తమ గ్రంథం శ్రీమద్రామాయణం, ఆదర్శ పురుషుడు శ్రీ రామచంద్రుడని తిరుమల తిరుపతి దేవస్థానం ధార్మికోపన్యాసకులు డాక్టర్ తొగట సురేశ్ బాబు అన్నారు. హిందూ ధర్మ ప్రచార పరిషత్, ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో డోన్ మండలం కమలాపురం గ్రామంలోని శ్రీ రామాలయం నందు ధార్మిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి మాట్లాడుతూ హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో నేటి నుంచి ఐదు రోజులపాటు కమలాపురం గ్రామంలో శ్రీమద్రామాయణం, మహాభారతం భగవద్గీతలపై ధార్మిక ప్రవచనాలు శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలతో పాటు ప్రతిరోజు భజన కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. మొదటి రోజు ధార్మికోపన్యాసాలలో భాగంగా శ్రీ రామాయణం ప్రాముఖ్యత గురించి, లోకానికి ఆదర్శవంతమైన వ్యక్తిత్వాన్ని ప్రదర్శించిన రామచంద్రమూర్తి వైభవాన్ని గురించి, భార్యాభర్తల అనుబంధం, అన్నదమ్ముల అనుబంధం, పితృవాక్య పరిపాలన, సత్య ధర్మ పరాక్రమ శీలత్వం మొదలైన విషయాల గురించి డాక్టర్ సురేశ్ బాబు వివరించారు. ఈ కార్యక్రమంలో భజన మండలి అధ్యక్షులు నర్లా శివరామిరెడ్డి, హార్మోనిష్టు బుగ్గన తిమ్మారెడ్డి, తబలిష్టు జయరాజు, భజన మండలి సభ్యులు ఎద్దుల భాస్కర్ రెడ్డి, కె.సి. రామిరెడ్డి, కె.పి. రామిరెడ్డి, ఎద్దుల గోవింద రెడ్డి, కె.శేఖర్, పి.వెంకట రాముడు, వై శ్రీనివాస రెడ్డి, యం. రామసుబ్బారెడ్డి, పి.గోపాల్ రెడ్డి, జి.సుంకన్నతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ప్రతిభకు పేదరికం అడ్డుకారాదు

### విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ఎదగాలి


### మాజి కార్పొరేటర్ బోడ డిన్నా






**వరంగల్, మార్చి 11 (నిఘా న్యూస్):** విద్యార్దులు కష్టపడి చదివి ఆత్మవిశ్వాసంతో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని జి డబ్ల్యూ ఎం సి మాజి కార్పొరేటర్, ఎడ్యుకేట్ ఏ జనరేషన్ ఆర్గనైజేషన్ ఇన్చార్జి బోడ డిన్నా అన్నారు. పర్వతగిరి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో స్వేరోస్ నాయకులు గారే జయరాజ్ ఆద్వర్యంలో పదవతరగతి విద్యార్థినులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతిభకు పేదరికం ఎప్పుడూ అడ్డు కాదని, అమ్మాయిలు ఆత్మవిశ్వాసంతో జీవితంలో ముందుకెళ్లాలని అన్నారు. పర్వతగిరి మండల విద్యాశాఖాధికారి గాయపు లింగారెడ్డి పర్వతగిరి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ పాక రమేష్ బాబు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్ష సమయం సమీపిస్తునందున ఆందోళనకు ఒత్తిడికి గురి కావద్దని ప్రణాళిక ప్రకారం చదువుతూ సమయాన్ని సద్వినియోగం చేసుకుంటే మంచి మార్కులు సాధించవచ్చని అన్నారు. కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ నాజియ సల్మా మాట్లాడుతూ మంచి ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకు రావాలని పదవతరగతి విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ వరంగల్ జిల్లా కార్యదర్శి కందికట్ల ప్రవీణ్ వరంగల్ జిల్లా నాయకులు తేజస్విని జోనల్ నాయకులు యకయ్య బానోత్ రమేష్ రాహుల్ తదీతరులు పాల్గోన్నారు.

## గ్రూప్ 2 లో గుర్రం సాయికి 11వ ర్యాంకు



**మోత్కూరు, మార్చి 11 (నిఘా న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం మంగళవారం వెలువరిచిన గ్రూప్-2 ఫలితాల్లో మోత్కూర్ కు చెందిన గుర్రం మోహన్ రెడ్డి,స్వరాజ్యం ల కుమారుడు సాయి కృష్ణారెడ్డి రాష్ట్రస్థాయిలో 11వ ర్యాంకు సాధించాడు.ప్రస్తుతం గ్రూప్ 4 ఉద్యోగం యాదాద్రి జిల్లా కలెక్టరేట్ లో రెవెన్యూ డిపార్ట్ మెంట్ లో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్నారు.మోహన్ రెడ్డి కూతురు సాయి సుప్రియ గ్రూప్ 4 మోత్కూరు మున్సిపాలిటీలో వార్డ్ ఆఫీసర్ గా పనిచేస్తున్నది. మోత్కూరు లో మోహన్ రెడ్డి కుటుంబం కిరాణం షాపు నిర్వహిస్తున్నారు.

## కొలిక్కి వచ్చిన ఎంఆర్ఎఫ్ కంపెనీలో కార్మికుల వివాదం

### జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**సంగారెడ్డి, మార్చ్ 11 (నిఘా న్యూస్):** జిల్లాలోని సదాశివపేట మండల పరిధిలో ని ఎంఆర్ఎఫ్ కంపెనీ యాజమాన్యం కంపెనీలో పనిచేస్తున్నా ట్రైయిని కార్మికుల మధ్య తలెత్తిన వివాదం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు జోక్యంతో జరిగిన చర్చల్లో ఓ కొలిక్కి వచ్చాయి. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ఎంఆర్ఎఫ్ ట్రైయిని కార్మికులు, కంపెనీ యజమాన్యంతో న సాయంత్రం చర్చలు జరిపారు. ట్రైనీ కార్మికుల తమ ఇష్టా పూర్వకంగా కంపెనీలో పనిచేయదలుచుకుంటే వారిని కాంట్రాక్ట్ కార్మికులుగా తీసుకోవడానికి కంపెనీ యాజమాన్యం అంగీకరించిందని యాజమాన్యం ప్రతి నిధులు కలెక్టర్ తెలిపారు. సమాన పనికి సమాన వేతనం చట్టం ప్రకారం ప్రకారం తమకు రావాల్సిన బకాయిలు ఇప్పించాలని కలెక్టర్ కార్మికులు విజ్ఞప్తి చేశారు. వారి పనితీరు అర్హతలను బట్టి వారికి వేతనం రూపం 18 వేల నుండి రూ.24 వేల వరకు ఇవ్వడానికి కంపెనీ యజమాన్యం అంగీకరించారు. కాంట్రాక్టు కార్మికులుగా 10 సంవత్సరాలకు పైగా పనిచేసిన ట్రైనీ కార్మికులకు గతంలో యాజమాన్యం ఇచ్చిన హామీ మేరకు గ్రాట్యూటీ చట్టం ప్రకారం గ్రాట్యూటీ డబ్బులు చెల్లించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు యాజమాన్యం అంగీకారం తెలిపారు.పరిశ్రమలో కనీస వేతనాలు అమలు పరుచుటకు తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా లేబర్ అధికారులు కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఉప కార్మిక కమీషనర్ రవీంధర్ రెడ్డి, కార్మిక సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పొలాల చుట్టూ అక్రమ వెంచర్

- ప్రహరీ గోడ నిర్మించి లోపలికి వెళ్లకుండా అడ్డుకుంటున్న వైనం
- తమకే అమ్మాలంటూ వేధింపులపై డిపిఓకు ఫిర్యాదు
- అక్రమ ప్రహరీ గోడ కూల్చివేత

**మేడ్చల్, మార్చి 11(నిఘా న్యూస్):** మేడ్చల్ మండల పరిధిలోని నూతనకల్ గ్రామంలో సర్వేనెంబర్ 653, 672, 681,682 663,లలో ఓ పేరు లేని వెంచర్ నిర్వాహకులు ఎలాంటి అనుమతులు లేకుండా వెంచర్ నిర్మాణం చేసి దాదాపు 150 నుండి 200 ఎకరాల స్థలానికి చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి వెంచర్ లోపలికి ప్రవేశించే దారిలో భారీ కమాన్‌తో పాటు గేట్లు నిర్మించారు. దీంతోపాటుగా లోపల పొలాలు ఉన్న రైతులను వెళ్లనివ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తూ రైతుల పొలాలను వెంచర్ నిర్వహకులకు అమ్మాలంటూ ఇతరులకు అమ్మితే రోడ్లు బంద్ చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సర్వే నెంబర్,697, పృథ్వి రాజు సర్వే నెంబర్ 697, వద్ద రోడ్డును తవ్వి తన భూమి లోకి వెళ్లకుండా పి.బి.స్. వి సత్యనారాయణ రాజు, ఉద్దేశ పూర్వకంగా ఇబ్బందుల గురి చేస్తున్నారని, డిపిఓకు ఫిర్యాదు చేశారు. ఫామ్ ల్యాండ్ లో ఏర్పాటు చేసిన దారి గుండా ఇతరుల స్థలానికి వెళ్ళ నివ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయంపై గ్రామ పంచాయతీ కార్యదర్శి సదరు ఫార్మ్ ల్యాండ్ నిర్వహకులకు రైతులకు ఇబ్బంది కలిగించే విధంగా దారికి అడ్డుగా నిర్మించిన అర్చ్ కి సంబంధించిన, తాము చేసిన రోడ్డు నిర్మాణములకు సంబంధించిన పత్రాలు గ్రామపంచాయతీకి సమర్పించాలని నోటీసులు జారీ చేయగా సదరు వెంచర్ నిర్వాహకుల నుండి నేటి వరకు ఎలాంటి సమాచారం రాక పోవడంతో మంగళవారం మండల ఎంపీడీవో సునీత, నూతన్ కల్ పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి, శ్రీరంగవరం పంచాయతీ కార్యదర్శి రమణరెడ్డి, కొనయ్ పల్లి పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ ఘటనా స్థలాన్ని



చేరుకుని అక్రమ నిర్మాణాలను జెసిబిల ద్వారా తొలగించారు. మళ్ళీ తిరిగి ఏదైనా నిర్మాణాలు చేపడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## హ్యాపీ హెూం వెంచర్‌లో క్లబ్ హౌస్ స్థలం కబ్జాకు యత్నం

**మేడ్చల్, మార్చి 11(నిఘా న్యూస్):** మేడ్చల్ మండలంలోని సోమారం గ్రామంలో గత 20 సంవత్సరాల క్రితం హ్యాపీ హెూమ్ పేరుతో 100 ఎకరాల విస్తీర్ణంలో వెంచర్ ఏర్పాటు చేసి ప్లాట్లను విక్రయించారు. అదే సమయంలో ప్లాట్ల మధ్య లో సుమారు ఎకరం పైగా గల స్థలాన్ని నేచర్ క్లబ్ పేరుతో క్లబ్ హౌస్ ఏర్పాటు చేశారు. ఈ క్లబ్ వద్ద ఆంపి దియేటర్ ఏర్పాటుచేసి అప్పట్లో అందంగా తీర్చిదిద్దారు. అంతే కాకుండా అక్కడ కస్టమర్ల కోసం కార్యాలయం టీ స్టాల్ తదితర గదులతో కట్టడాలు కూడా నిర్మించారు. లేఔట్ ప్లాన్‌లో నేచర్ క్లబ్ ను చూపించారు. కాగా ఈ క్లబ్ వద్ద ప్రస్తుతం రెండు రోజులుగా ఇక్కడ ఆంపీ థియేటర్ ను కొందరు వ్యక్తులు పూడ్చి వేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. క్లబ్ హౌస్ ఏర్పాటుచేసిన స్థలాన్ని గ్రామ పంచాయతీ గాని హెచ్‌ఎండిఏకు కాని బదిలీ చేయకుండా వెంచర్ నిర్వాహకుల పేరుతోనే రిజిస్టర్ అయి ఉంది. లేఅవుట్ చేసిన సమయంలో ప్లాట్ల క్రయవిక్రయాలు చూసుకున్న బాలకృష్ణారెడ్డి పేరుతో ఉన్న ఈ స్థలం ఇప్పుడు విక్రయించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆరోపించారు. ఈ విషయం గ్రామపంచాయతీ అధికారులకు తెలిసిన కూడా పట్టించు కోవడంలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## బస్ షెల్టర్‌ను తొలగించిన ఆసుపత్రి యాజమాన్యం

- రాత్రికి రాత్రి ఆర్టీసీ బస్టాండ్ తొలగింపు
- బస్ షెల్టర్ తొలగింపుపై ఆర్టీసీ పోలీసులకు ఫిర్యాదు చేయాలి
- ఆర్టీసీ బస్టాండు తొలగింపులో అధికారుల హస్తం ఉందా







నాగారం, మార్చి 11 (నిఘా న్యూస్): నాగారం మున్సిపాలిటీ 7వ వార్డు ఎస్వి నగర్ మెయిన్ రోడ్ విజయ హాస్పిటల్ గేట్ ప్రక్కన సుమారు 25 సంవత్సరాల నుండి ఉన్న బస్టాండ్ ను స్థానిక మున్సిపాలిటీ వారి వద్ద ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్ట రాజ్యంగా రాత్రికి రాత్రే ఆర్టీసీ బస్టాండును తొలగించిన విజయ హాస్పిటల్ యాజమాన్యం. ఈ విషయంపై స్థానిక కాలనీ వాసుల ద్వారా సమాచారం అందుకున్న బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు 9వ వార్డు మాజీ కౌన్సిలర్ కోమిరెల్లి అనిత సుధాకర్ రెడ్డి, ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా బస్సు స్టాండ్ ను తొలగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని బస్సు స్టాండ్ ను యాద తదంగా పునర్నిర్మించాలని ముందే వేసవి కాలం కావడంతో నిలువ నీడ లేక స్కూల్ పిల్లలు,కాలేజ్ విద్యార్థులు, మహిళలు, వయో వృద్ధుల బాధలు చెప్పలేనివి అని అన్నారు. ఈ విషయం పై మున్సిపల్ అధికారులు స్పందించి తక్షణమే ఆర్టీసీ బస్టాండ్ ను నిర్మించని యెడల వచ్చే ప్రజావాణి కార్యక్రమంలో కాలనీ ప్రజలం అందరం కలిసి కలెక్టర్ కార్యాలయం దగ్గర నిరసన కార్యక్రమం చేపడుతామని అన్నారు. ఈ విషయంపై మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రావు, వీరా రెడ్డి, పంజలా నర్సింహా గౌడ్, మర్రి కొండల్ రెడ్డి,దుడికి ప్రభు కిరణ్, కోటేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## దేవతలగుట్టలో ఈ నెల 14న గిరి ప్రదక్షిణ

**కుత్బుల్లాపూర్, మార్చి 11 (నిఘా న్యూస్):** మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా దుండిగల్ మునిసిపాలిటీ పరిధిలోని మల్లంపేటలోగల దేవతలగుట్టలో ఈ నెల 14వ తేదీన గిరిప్రదక్షిణ జరగనుంది. ఉదయం ఏడున్నర గంటలకు ప్రదక్షిణ ప్రారంభ మవుతుందని శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థాన కమిటీ అధ్యక్షుడు వెంకటయ్య. ఉపాధ్యక్షుడు గోపి తెలిపారు. తొలిసారిగా నిర్వహిస్తున్న కార్యక్రమానికి వందలాదిగా తరలి రావాలని విన్నవించారు.



## ప్రభుత్వ భూములను.. కబ్జా చేసిన మఠం అధికారులు

- ప్రభుత్వ స్థలాలలో అక్రమ నిర్మాణాలు, లక్షల్లో అద్దెల వసూళ్లు
- ప్రభుత్వ స్థలాలలోని నిర్మాణాలను జప్తు చేయాలి
- సమగ్ర సర్వే నిర్వహించి హద్దురాళ్ళను ఏర్పాటు చేయాలి
- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్



**మంత్రాలయం, మార్చి 11 (నిఘా న్యూస్):** పవిత్ర పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో శ్రీ మఠం మధికారులు దర్జాగా ప్రభుత్వ భూములను, గ్రామ కంఠం భూమిని, తుంగభద్ర నది తీరా పోరంబోకు భూములను, దర్జాగా ఖర్చు చేస్తున్న పట్టించుకునే నాధులే కరువయ్యారని, ఎవరి వాటాలు ఎంతో ఆ రాఘవేంద్రుడికే తెలియాలని, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్ అన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ భూములు రి సర్వే చేసి ప్రభుత్వ భూములలో మఠం కట్టడాలు ఉంటే వాటిని ప్రభుత్వ కట్టడాలుగా గుర్తించి, ఆ భూమి ప్రభుత్వ భూమి అని లిఖితపూర్వక బోర్డులను నియమించాలి. అదేవిధంగా రైతుల నుండి తీసుకున్న భూములకు కూడా రీ సర్వే చేయించి, ఎంత మంది రైతులు మఠమునకు భూములను దానం చేసిన వాళ్లకు మఠంలో ఉద్యోగాలు ఇచ్చారన్న విషయాన్ని 40 రోజుల్లోగా తెలపాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని వారు అన్నారు. అలాగే నాటి నుండి నేటి వరకు, గ్రామ కంఠం పరిధిలో ఉన్న, విజయ బ్యాంక్ కర్ణాటక బ్యాంక్, తుంగభద్ర నది ఒడ్డున ఉన్న, శ్రీ మఠం దుకాణాలు వేయించి నెలకు లక్షల్లో వసూలు చేస్తున్నా ప్రభుత్వ అధికారులు రాజకీయ నాయకులు పట్టించు కోకపోవడం ఆశ్చర్యనీయమని వారన్నారు. అదే స్థలాన్ని గ్రామపంచాయతీకి అప్పజెబితే ఎన్నో కుటుంబాలు, గ్రామ అభివృద్ధికి తోడ్పడతాయని వారు అన్నారు. రాజకీయ నాయకులు స్పందించాలని ఆయన కోరారు. అనంతరం మంత్రాలయం తహశీల్దార్ రవికి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎస్. లక్ష్మన్న నాయక్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఎం. రాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి టీ. థామస్ తదితరులు వినతి పత్రం అందజేశారు.

## ఇంటర్ రెండవ సంవత్సరం ఇంగ్లీషు ప్రశ్నా పత్రంలో తప్పులు

- పరీక్ష రాసిన విద్యార్థులందరికీ మార్కులు ఇవ్వాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు



**వలిగొండ, మార్చి 11 (నిఘా న్యూస్):** ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం ఇంగ్లీష్ పరీక్షలో ఇంటర్ బోర్డు తప్పిదం కారణంగా విద్యార్థులు నష్టపోతున్నారని ఎస్ఎఫ్ఐ ఆందోళన వ్యక్తం చేసింది. వలిగొండ మండల కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ తక్షణమే విద్యార్థులకు మార్కులు కలిపి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గత అనేక సంవత్సరాలు నుండి ఇంటర్ బోర్డ్ పరీక్ష నిర్వహణలో జాగ్రత్తలు తీసుకోవడం లేదన్నారు. పరీక్షలు నిర్వహణలో పేపర్ తయారీ ప్రింటింగ్ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలి కానీ అలాంటి చర్యలు బోర్డు తీసుకున్నట్లు అనిపించడం లేదన్నారు. ఇంగ్లీష్ పేపర్ లో ఏడవ ప్రశ్నలో డయాగ్రమ్ పరిశీలించి రాయాలని చెప్పి అసలు డయాగ్రమ్ కనిపించకుండా విద్యార్థులు కన్ఫ్యూజ్ అయ్యేలా చేశారని ఆయా ప్రశ్న అటెంప్ట్ చేసిన వారికి మార్కులు ఇస్తామని బోర్డు కార్యదర్శి ప్రకటన చేసి తప్పును వెనకేసుకునేలా ఉంది అందుకే నాలుగు మార్కులు ప్రశ్న కావున ఇంటర్ బోర్డు నిర్లక్ష్యం ఉన్నందున పరీక్షల రాసిన వారందరికీ మార్కులు ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ గా ప్రభుత్వానికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు వేముల జ్యోతిబాస్ మండల అధ్యక్షులు నరేందర్ బుగ్గ ఉదయ్ ఫార్థిన్ సాయి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారమ్మలను దర్శించుకున్న గవర్నర్



**వరంగల్, మార్చి 11 (నిఘా న్యూస్):** సమ్మక్క సారలమ్మ ములుగు జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మేడారం సమ్మక్క సారలమ్మ కు మొక్కులు, నిలువెత్తు బంగారం సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు. మంత్రి సీతక్క సమ్మక్క సారలమ్మ ల ప్రాశస్త్యం గురించి గవర్నర్ కీ వివరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో గవర్నర్ మాట్లాడుతూ ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామాన్ని దత్తత తీసుకోవడం జరిగిందని గ్రామం తనను ఎంతగానో ప్రభావితం చేసిందని గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం పాఠశాల వాతావరణం అంతర్గత రోడ్లు నిర్మాణం అన్ని మౌలిక వసతుల కల్పన కొసం ప్రత్యేక శ్రద్ధ వహిస్తామన్నారు. అయన వెంట రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ దివాకర టిఎస్ ఏటూరు నాగారం ఐటీడిఏ పి ఓ చిత్ర మిశ్రా ఎస్పీ శబరిష్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ తదితరులున్నారు.

## చిత్తశుద్ధితో ఆడవాళ్ళు దేన్నయినా సాధించగలరు

తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ ఉమెన్స్ డేలో మంత్రి సీతక్క



**హైదరాబాద్, మార్చి 11 (నిఘా న్యూస్):** చిత్తశుద్ధితో లక్ష్యంపై గురిపెడితే ఆడవాళ్ళు దేన్నయినా అందు కోగలరని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క వెల్లడించారు. తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (టిటిఎ) మహిళా ఫోరం ఆధ్వర్యంలో వర్చువల్‌గా ఉమెన్స్‌డే ఉత్సవాలు అధ్యక్షులు మల్లిపెద్ది నవీన్‌రెడ్డి అధ్యక్షతన జరిగాయి. ముఖ్య అతిథిగా మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పాల్గొని మహిళా సాధికారత కోసం ఆమె చేసిన పోరాటాన్ని వివరించారు. ప్రత్యేక అతిథులుగా ఐపిఎస్ అధికారిణి సుమతి బడుగుల, సీత పల్లచొల్లలు హాజరయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మల్లిపెద్ది నవీన్‌రెడ్డి మాట్లాడుతూ టిటిఎ వ్యవస్థాపకులు డాక్టర్ పైళ్ల మల్లారెడ్డి సలహా కమిటీ అధ్యక్షుడు డా. విజయపాల్ రెడ్డి, సహాధ్యక్షులు డా. మోహన్ రెడ్డి పటోళ్ళ, సభ్యులు భరత్ రెడ్డి మాదాడి, శ్రీని అనుగు, మాజీ అధ్యక్షులు వంశీరెడ్డి కంచరకుంట్లల ప్రోత్సాహం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమాకి అవిశ్రాంతంగా కృషి చేసినందుకు టిటిఎ మహిళా కమిటీ సలహాదారు పల్లవి రెడ్డి రామిడి, ఎగ్జిక్యూటివ్ డ్కెరెక్టర్ కవితా రెడ్డి, మీడియా కమ్యూనికేషన్స్ డ్కెరెక్టర్ దీపికా రెడ్డి నల్ల, జనరల్ సెక్రటరీ శివరెడ్డి కొల్లా, జాయింట్ సెక్రటరీ నిశాంత్ సిరికొండ, ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ నర్సింహ పెరుక, డెవలప్‌మెంట్ డ్కెరెక్టర్ ప్రవీణ్ చింత, సేవా డేస్ కో-ఆర్డినేటర్ విశ్వ కంది, వెబ్ కమిటీ నరేందర్ రెడ్డి యరవ, షార్లెట్ బృందం లక్ష్మీకాంత్ రామిడి, రమేష్ చింతకుంట్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ వర్చువల్ సమావేశం మహిళల గొప్ప విజయాలను గుర్తించి, లింగ సమానత్వం, మహిళా సాధికారత కోసం కృషి చేయాలని ప్రతిజ్ఞ చేసే వేదికగా నిలిచిందన్నారు.

## ఏసీబీ వలలో అవినీతి అధికారి



**ఖమ్మం, మార్చి 11(నిఘా న్యూస్):** కొందరు ప్రభుత్వ ఉద్యోగులకు మంచి జీతభత్యాలు ఉన్నప్పటికీ అదనపు సొమ్ముకు ఆశపడి, అవినీతికి పాల్పడుతూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు అడ్డంగా బుక్ అవుతున్నారు. అయినప్పటికీ తరచుగా ఏదో ఒకచోట ప్రభుత్వ అధికారుల అవినీతి బాగోతం బయట పడుతూనే ఉంది. ఇదే తరహా సంఘటన మంగళవారం ఖమ్మం జిల్లాలో చోటుచేసుకుంది. ఖమ్మం జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ విధులు నిర్వహిస్తున్న భూక్యా సోమ్లా కార్యాలయానికి లైసెన్స్ జిరాక్స్ కాపీ కోసం వచ్చిన వ్యక్తి వద్ద నుంచి రూ. 1,500/- లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులు పట్టుకున్నట్లుగా ఏసీబీ డీఎస్పీ వై.రమేష్ తెలిపారు. ఈ విషయం పై కేసు నమోదు చేసిన ఏసీబీ పోలీసులు నిందితున్ని అదుపులోకి తీసుకొని తదుపరి విచారణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

# గిరిజన గ్రామాల్లో డిజిటల్ తరగతులు

- దేశానికి రోల్ మోడల్‌గా కొండపర్తి గ్రామం
- రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ
- హాజరైన మంత్రి సీతక్క, జిల్లా అధికారులు

**తాడ్వాయిద, మార్చి 11(నిఘా న్యూస్):** మంగళవారం ములుగు జిల్లా ఎస్.ఎస్. తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామంలో రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మతో పాటు రాష్ట్ర మంత్రి సీతక్కములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, జిల్లా ఎస్పీ. శబరీష్ పర్యటించగా గ్రామస్తులు వారికి పుష్పాలతో స్వాగత సుమాంజలు పలికారు. అనంతరం గవర్నర్ కొమరం భీం, బిర్సా ముండ విగ్రహాలను, పాఠశాలలో డిజిటల్ తరగతులను, అంగన్వాడీ కేంద్రాన్ని, 7,84,700 రూపాయల వ్యయంతో నిర్మించిన మసాలా యూనిట్, 7,76,594 వ్యయంతో కుట్టు మిషన్ యూనిట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ గ్రామంలో 70 గృహాలు 285 మంది ప్రజలు ఉన్నారని, ఈ గ్రామం అభివృద్ధిలో ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు.అటవీ ప్రాంతంలో ఉన్న ఈ గ్రామంలో డిజిటల్ తరగతులు ప్రారంభించుకోవడం ఎంతో సంతోషమని అభినందించారు.

కొండపర్తి గ్రామంలో మహిళల ఆర్థికాభివృద్ధికి చిన్న చిన్న పరిశ్రమలు ఏర్పాటు ఆవశ్యకత ఉందని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వికసిత్ భారత్ సంకల్పానికి ఈ గ్రామం ఆదర్శంగా నిలవాలని అన్నారు.కాగా కొండపర్తి గ్రామాన్ని తాను దత్తత తీసుకున్నానని, ఈ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తయారు చేయుటకు ఆదివాసి మారు మూల గ్రామాల్లో పర్యటిస్తున్నట్లు గ్రామాభివృద్ధికి కోటి 50లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఎస్పీ శబరీష్, గ్రామస్తులు గవర్నర్‌ను ఘనంగా సన్మానించి మెమోంటో అంద చేశారు. అనంతరం రాష్ట్ర మంత్రి సీతక్క మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధికి జిల్లా కలెక్టర్, జిల్లా యంత్రాంగపు సేవలను అభినందనీయమని, దట్టమైన అడవిలో ఉన్న ఈ గ్రామానికి రవాణా సౌకర్యం కూడా లేకపోవడం వలన గవర్నర్ దత్తత తీసుకున్నట్లు తెలిపారు.ఈ గ్రామ మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదుగుతూ ఆర్థికాభివృద్ధి సాధనలో కొండపర్తి గ్రామం రోల్ మోడల్ కావాలని ఆమె సూచించారు. అంతేకాకుండా వ్యవసాయాన్ని అభివృద్ధి చేయుటకు గవర్నర్ ఏడు బోర్లు మంజూరు చేశారని తద్వారా రెండు పంటలు పండించడానికి అవకాశం కలిగిందని ఆమె గవర్నర్ కు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ గవర్నర్ దత్తత తీసుకున్న తదుపరి కొండపర్తి గ్రామం అభివృద్ధిలో ముందుందని అంగన్వాడి కేంద్రం,పాఠశాల శిథిలావస్థలో ఉన్నాయని 70 లక్షలతో మరమ్మతులు నిర్వహించి అధునాతన హంగులతో వినియోగంలోకి తెచ్చినట్లు తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధికి గవర్నర్ కోటి 50 లక్షలు మంజూరు చేయడం సంతోషమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ.శబరిస్, ఐటిడిఏ పీఓ.చిత్ర మిశ్రా,జిల్లా అటవీశాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్,జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ రవి చందర్, గ్రామ పెద్దలు లచ్చు పటేల్, ప్రజలు పాల్గొన్నారు.



## కళ్యాణపురి ప్రభుత్వ స్థలంలో హెచ్చరిక బోర్డు

- గంటల వ్యవధిలోనే తొలగించిన కబ్జాదారులు
- కబ్జాలకు గురవుతున్న ప్రభుత్వ భూములు
- ఫిర్యాదులు అందితేనే అధికారుల్లో చలనం



**ఉప్పల్, మార్చి 11 (నిఘా న్యూస్):** రెవెన్యూ అధికారులను సవాల్ చేస్తున్న కబ్జాదారులు ప్రభుత్వం పాతిన బోర్డును గంటల వ్యవధిలోనే తొలగించారు. ఈ వ్యవహారం మండల పరిధిలో చర్చనీయాంశంగా మారింది. ఉప్పల్ రెవెన్యూ రెవెన్యూ పరిధిలో చిలుకానగర్ డివిజన్లోని ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురవుతూనే ఉన్నాయి. కొన్ని సంవత్సరాలుగా కబ్జాదారులు కొందరి ప్రముఖుల అండ దండలతో ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నారు. సీతారామాకాలనీ, టీచర్స్ కాలనీ మధ్యలోని సర్వే నంబరు 789/1 ఉన్న ప్రభుత్వ స్థలంపై కబ్జాదారుల కన్ను పడింది వెంటనే ఆ స్థలాన్ని చదును చేసి మట్టి పోశారు. వరుసగా రెండు రోజులు సెలవులు రావడంతో ఆ స్థలాన్ని శుభ్రం చేసి రాత్రికి రాత్రే మట్టి పోశారు. గ్రహించిన స్థానిక కాలనీ వాసులు అడ్డుకొని ఉప్పల్ ఎమ్మార్వో వాణి రెడ్డికి ఫిర్యాదు చేశారు. కబ్జాదారులు ప్రైవేటు సర్వే నంబరు వేసి ప్రభుత్వ స్థలాన్ని కాజేసేందుకు యత్నిస్తున్నారని స్థానికులు ఆరోపించారు. గతంలో ఈ స్థలంలో ఉప్పల్ మండల్ రెవెన్యూ అధికారులు ఇది ప్రభుత్వ భూమి అని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. వాటిని తొలగించి కబ్జా చేసేందుకు యత్నించారు. ఆయా ప్రాంతాల్లో ప్రభుత్వ భూములు కబ్జా చేసి చిన్న చిన్న రూములు వేసి పక్క సర్వే నంబర్లు వేసి గతంలో అమ్ముకున్న సంఘటనలు ఉన్నాయని స్థానికులు తెలిపారు. వెంటనే స్పందించిన ఉప్పల్ తహసిల్దార్ వాణి రెడ్డి వెంటనే ఆర్ ఐ అశ్విని గౌడ్, సిబ్బందిని పంపించి ప్రభుత్వ స్థలం కబ్జా కాకుండా ఇది ప్రభుత్వ స్థలం అని హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ వాణి రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలు కబ్జా చేస్తే సహించేది లేని హెచ్చరించారు. ప్రభుత్వ స్థలాల రక్షణకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మార్వో పేర్కొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com